ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
8-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 97, పేజీలు : 10+4 వెల : 6.50

మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం

చత్తీస్‌గఢ్‌లో 2వేల కోట్ల మద్యం అవినీతి

5లో

# బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ



నేటితో ప్రచారానికి తెర

అధికారాన్ని నిలబెట్టుకోవాలని బిజెపి, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కర్ణాటక క్షేత్రంలో హోరాహోరీ పోరాడు తున్నాయి. ప్రధాని మోడీ, అమిత్‌షా, సోనియా గాంధీ సహా ఉభయులకు చెందిన అతిరథ, మహారథులందరు కర్ణాటకలోనే తిష్టవేసి తమ బల ప్రదర్శన చేస్తున్నారు. అసలు పరీక్ష ఇక రెండు రోజుల్లోనే.. ప్రచారానికి సోమవారంతో తెరపడుతోంది.

**కర్ణాటకలో పోటాపోటీగా ప్రచారం**

**బెంగళూరు నగరం చుట్టేసి వచ్చిన ప్రధానిమోడీ**

డెలివరీబాయ్ వేషం కట్టి ప్రచారం నిర్వహించిన రాహుల్

ఎన్నికల ప్రచారంలో రాహుల్ వెంట నడిచిన సోనియా

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్ని కలకు ప్రచారగడువు సమీపిస్తున్న కొద్దీ ప్రధా న పార్టీలప్రచారం తారస్థాయికి చేరింది. భార తీయ జనతాపార్టీకే మళ్లీ అధికారం సాధించుకునే దిశగా బిజెపి ఆమూలాగ్రం తన బలం బలగాలను ఉపయోగిస్తోంది. మరోపక్క బిజెపి ప్రచార స్టార్‌గా రంగంలోకి దిగిన ప్రధానిమోడీ ఏకంగా రెండురోజుల పాటు 23 నియోజకవర్గాల్లో సుడి గాలి ర్యాలీ నిర్వహించారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర 13 నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన ప్రధానిమోడీ ఆదివారంసైతం పదికిలోమీటర్లమేర మరో పదినియోజకవర్గాల్లో చుట్టివచ్చారు. అనంతరం నాలుగు బహిరంగసభల్లోకూడా ప్రసంగించారు. ఈసారి పర్యట నల్లో అభివృద్ధి అజెండాను పక్కనపెట్టి పార్టీలపై విమర్శలు పెరిగాయి. సుమారు వారంరోజులపాటు కర్ణాటకపైనే ఫోకస్‌పెట్టిన ప్రధానిమోడీ తన ప్రచారాన్ని మరింత ఉధృతంగానిర్వహించారు. ప్రచారానికి 48 గంటలముందు గడువు ముగుస్తున్నదశలో కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా పోటాపోటీగాప్రచారంనిర్వహించాయి. సోమ వారం సాయంత్రం ఐదుగంటలతోనే ప్రచారగడువు ముగుస్తుండటంతో ప్రధాన పార్టీలనేతలు తెరవెనుక ≫2

## మణిపూర్ నుంచి తెలుగు

# విద్యార్థులు వెనక్కి

## ప్రత్యేక విమానాల్లో తరలింపునకు చర్యలు

**ఢిల్లీలో ఎపి విద్యార్థుల సహాయానికి కంట్రోల్ రూమ్**

**విద్యార్థులను కాపాడుతామన్న మంత్రి బొత్స సత్యనారాయణ**

**విజయవాడ,మే7,ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో భయానక పరిస్థితుల్లో ఉన్న ఏపీ విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాయి.అక్కడ వున్న తెలుగు విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. మణిపూర్‌లో 150మంది తెలుగు విద్యార్థులున్నట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదని తెలిపారు. మణిపుర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి.అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింస చెలరేగింది.గిరిజనులు,గిరజనేతరులమధ్య హింసాత్మక ఘర్షణలతో ఆ రాష్ట్రం అట్టుడుకుతోంది.ప్రార్థనా స్థలాలు,వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగాఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. మణిపూర్ ఎన్‌ఐటీ క్యాంపస్‌లో 150 వరకు ఏపీ,తెలంగాణాకు చెందిన తెలుగు విద్యార్థులు ఉన్నారు.వారిలో 70 మంది వరకు ఏపీకి చెందిన వారున్నట్లు అక్కడి విద్యార్థులు మీడియాకు సామా జిక మాధ్యమాల ద్వారా తెలిపారు.వారంతా అక్కడ దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు.తమను ఆదుకోవాలని,కనీసం తాగేందుకు నీరు దొరకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు.వారి విజ్ఞప్తికి స్పందించిన ఏపీ సీఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు స్పందించి అధికార యంత్రాంగం తక్షణ సహాయక చర్యలు చేపట్టింది.ఇటు కేంద్రంతోను,మరో వైపు మణిపూర్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపారు..తెలుగు విద్యార్థులకు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ తరలించే ఏర్పాట్లు చేసారు.మణిపూర్ ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సహాయం అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసింది.మణిపూర్ ప్రభుత్వంతో సంప్రదిం పులు చేస్తున్నామని, అక్కడున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఏ



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి బొత్స

సమాచారానికైనా కంట్రోల్ రూమ్‌లోని 011-2384016, 011-23387089 హెల్ప్‌లైన్ నెంబర్లుకు ఫోన్ చేయుచ్చునని ఏపీ భవన్ అధికారులు సూచించారు.విద్యార్థులు తల్లిదండ్రులు హెల్ప్‌లైన్ల నెంబర్లుకు ఫోన్‌చేసి తమ పిల్లల సమాచారం అందజేయ వచ్చని పేర్కొన్నారు. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు.వారి ఫోన్ నెంబర్లు ఈ విధంగా ఉన్నాయి.మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు, ఎంఎన్ మైఖేల్‌అకోమ్.ఐఆర్ఎస్ -839988292, రెహానుద్దీన్‌చౌదరి, జాయింట్‌సెక్రటరీ(హోంశాఖ) 9436034 077, పీటర్ సాలం, జాయింట్ సెక్రటరీ(హోంశాఖ)- 7005257 760, డాక్టర్ టీహెచ్ చరణ్‌జీత్‌సింగ్ .జాయింట్ సెక్రటరీ(హోం శాఖ) 87944 75406, డాక్టర్ మెయింగ్‌బమ్ వెటోసింగ్ డిప్యూటీ సెక్రటరీ(హోంశాఖ) 8730931414, ఎస్.రుద్రనయన్ సింగ్ డీఎస్పీ- 70855 17602 నెంబరుల్లో సంప్రదించవచ్చు నన్నారు.ప్రభుత్వం ఇప్పటికే పౌరవిమానయాన శాఖను ఒప్పించి ప్రత్యేక విమానం సర్వీసు ద్వారా మణిపూర్‌లో ఉన్న ఏపీ విద్యార్థులను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**పెండ్లిమర్రి, మే 7, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలం మాచనూరు గ్రామానికి చెందిన పొలతల అనూష అనే బాలిక శనివారం వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో తను ఫెయిల్ అయినందుకు మనస్తాపంతో చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ అమ్మాయి చౌటపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతూ ఉంది. దుర్ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం రోజు వారి పనులకు వెళ్లి వచ్చి తల్లిదండ్రులు ఆంజనేయులు, తల్లి శాంతకుమారి కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక ఆత్మహత్య గ్రామస్థులను కలచివేసింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రాజు సంఘటనా స్థలానికి వెళ్లి వారిని విచారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అమెరికాలోని మాల్‌లో కాల్పులు

**పోలీస్ అధికారి సహా 8 మంది మృతి**

**వాషింగ్టన్, మే 7:** అమెరికాలోని ఓ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పులకు ఓ పోలీస్ అధికారిసహా 8మంది చనిపోగా, ఏడుగురు గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విష మంగా ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు కూడా హతమయ్యాడని పోలీసులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరశివారు అలెన్‌లోని ప్రీమియర్ మాల్‌లో ఈఘటన జరిగింది. దుండగుడి ఆకస్మిక చర్య అక్కడ షాపింగ్ చేస్తున్నవారిని ఉక్కిరిబిక్కిరి చేసింది.

అమెరికా కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3..36 సమయంలో ఓ వ్యక్తి మాల్ బయట కారు ఆపి కాల్పులు జరుపుతూ లోనికి ప్రవేశించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు చనిపోయాడు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి నుంచి 61 యేళ్ల వయసువారున్నారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## 'నీట్' పాట్లు!

# విద్యార్థులకు కనిపించిన చుక్కలు

**తనిఖీల పేరుతో నానా అవస్థలకు గురిచేసిన నిర్వాహకులు**

**చెవికమ్మలు, ముక్కు పోగులను సైతం కత్తిరించిన వైనం**



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నీట్ పరీక్షా కేంద్రాల వద్దలు ఆదివారం పలు పాట్లు పడ్డారు.అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించ డానికి పలు నిబంధనలను పెట్టడంతో వారు పలు ఇబ్బందులు పడ్డారు.దేశవ్యాప్తంగా499 కేంద్రాల్లో వైద్యవిద్యలో ప్రవేశానికి నీట్ పరీక్షలను ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5.20గంటల వరకు నిర్వహించారు.ఏపీలో విశాఖ పట్టణం,విజయవాడ,తిరుపతి పరీక్షా కేంద్రాల్లోను తెలంగాణాలో హైదారాబాద్,వరంగల్, కరీంనగర్ లోని పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల్లో ప్రవేశానికి వచ్చిన విద్యార్థులు ఆయా కేంద్రాల నిర్వాహకులు చుక్కలు చూపించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి విద్యార్థులను లోపిలికి పంపించారు.

ఎవరైనా విద్యార్థులు లోహాలతో తయారు చేసిన ఉంగరాలు,ముక్కుపుడకలు ధరించి వస్తే వాటిని తొలిగింప చేసారు.విద్యార్థినీలకు పుట్టకతో వేసి,దాదాపు శరీరంతో అత్కుపోయే స్థితిలో ఉన్న చెవికమ్మలు,ముకు ్కపోగులు కత్తిరించిన తరువాత లోపలకు పంపించారు.

విద్యార్థుల దుస్తులు,లోదుస్తులు కుడా విప్పి తనిఖీ చేసిగాని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు.ఈ పరిస్థితుల పట్ల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.నీట్ పరీక్షలకు విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించలేదు.పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

## గ్రామ సచివాలయాల ద్వారా

# పౌర సేవల విస్తరణ



- **ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు**
- **ప్రజల అర్జీలపై తక్షణ స్పందన ఉండాలి**
- **నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలి: సిఎం జగన్**

**విజయవాడ, మే7,,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా పౌర సేవలను మరిం తగా విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తోంది. అన్ని సచివాల యాల్లో మీసేవలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.ప్రతి రోజు లబ్దిదారుల అవసరత లను గుర్తించి,సంబంధిత దరఖాస్తులను నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు సమ గ్రమైన దిశలో ప్రజలకు సేవలందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆర్ధిక అడ్డంకులను,ఇతర సమస్యలను అధిగమించడానికి పాలనా వ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలే కారణమన్నారు.రైతు భరోసాకేంద్రాలకు అనుసంధా నంగా వాలంటీర్లును అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు.గ్రామాల్లో,అర్బన్ ప్రాంత వార్డుల్లో సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చిన తరువాత సమర్ధవంతంగా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్తున్నామన్నారు.రేషన్ బియ్యం పంపిణీపై పర్యవేక్షణ,వివిధ రకాల పెన్షన్లు అందజేత,సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ వినియోగిస్తున్నామన్నారు.

మరింత మెరుగైన రీతిలో గ్రామీణ సచివాలయ వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో పాలనా వ్యవస్థలో మౌలిక మార్పులు,గ్రామ/వార్డు సచి వాలయ వ్యవస్థల పనితీరు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్దిని సాధించేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాల న్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి,అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవా లన్నారు.ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు.ఇందుకు గ్రామ వాలంటీర్లు స్వచ్ఛంధంగా అందిస్తున్న సేవలకుగాను వారిని గౌరవించుకోవాల్సి వుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యా లను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు.మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వ హణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు.రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాల న్నారు.రైతుభరోసా కేంద్రాల్లోచేస్తున్న ఈ- క్రాపింగ్ వంటి డేటానుకుడా పరిగణలోకి తీసుకోవా లన్నారు. ఈ-క్రాపింగ్‌పని తీరును తెలుసుకోవచ్చునన్నారు. ఆయావ్యవస్థల పాలన, పనితీరు సమర్ధవంతంగా ≫2

## విద్యుత్ బకాయిల ఫైల్స్ ఇవ్వండి

**కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్ము ను ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలం గాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని ≫2

# వానముంపులో 'వెలిగొండ'



ఆదివారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆదిమూలపు

**సొరంగాల వద్ద నిలిచిన వర్షపు నీటిని మరికొన్ని మోటార్లు పెట్టి తోడివేయండి**

**కరెంట్ మరమ్మతులు చేసి నిలిచిపోయిన సొరంగం పనులు పునరుద్ధరించండి**

**వెలిగొండ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి ఆదిమూలపు సురేష్**

**పెద్దదోర్నాల, మే 7, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం ఎగువ భాగంలో ఉన్న కొల్లం వాగు వద్ద ఎగువ అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల ద్వారా వచ్చి చేరిన వర్షపు నీటిని యంత్రాలతో తోడువేసి కరెంటు మరమ్మత్తులు చేసి నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్‌ను శనివారం సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వర్షపు నీరు ఇలా రావడం ఆనందం కలిగించినప్పటికి ఒక వైపున ఈ కారణాలతో నిలిచిపోయిన పనులతో ఆందోళన కలిగిస్తుందని, కేవలం వర్షపు నీరు మాత్రమే ఎక్కడో కొల్లం వాగు నుంచి సొరంగాల ద్వారా రావడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. అదే శ్రీశైలం డ్యాం కు చేరుకున్న వరద నీటితో హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు వస్తే ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన తన్మయం వ్యక్తపరిచారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొల్లం వాగు వద్ద నుంచి ≫2

## విలువల రాజకీయాలకు

# స్ఫూర్తి రోశయ్య

**తెనాలి విగ్రహావిష్కరణలో మంత్రి నాగార్జున**



ఆదివారం తెనాలిలో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మేరుగ తదితరులు

**తెనాలి, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజకీయాల్లో విలువలతో కూడిన రాజకీయాలకు స్ఫూర్తి కొణిజేటి రోశయ్య రాజకీయ జీవితమేనని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పేర్కొన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు పర్యవేక్ష ణలో కమిటీ సభ్యుల సహకారంతో ఆలయానికి ఆగ్నేయం వైపున జిలేబి కొట్ల బజారు, బోసురోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన మండపంలో అపరచాణు క్యుడు కొణిజేటి రోశయ్య నిలువెత్తు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజాప్రతినిదులు, ఆర్యవైశ్య ప్రముఖులు సమక్షంలో ఆది ≫2



ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన జరుపుతున్న రెజ్లర్లకు మద్దతునిచ్చిన రెజ్లర్ వినేష్ ఫోగట్

# హోరా హోరీ

>>రాజకీయాలు మరిపోస్తున్నారు. ఓటు బ్యాంకును పదిలపరచుకునేందుకు తాపత్రయపడుతున్నారు. నియోజకవర్గాలవారీగా అభ్యర్థులతోపాటు బాధ్యులకు ఎన్నికల విధులు అప్పగించారు. ఏఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు మాజీ ఎంపి రాహుల్‌గాంధీ సైతం నియోజకవర్గాలను చుట్టివస్తున్నారు. అన్నింటికంటే సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రచారానికి ఆరోగ్యకారణాలరీత్యా దూరంగా ఉన్న ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈసారి కర్ణాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్‌తో పాటు పాల్గొన్నారు. ఆమెతోపాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, కెపిసిసి చీఫ్ డికెశివకుమార్, ఏఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్, మాజీ సిఎం సిద్దరామయ్యతదితర అగ్రనేతలందరూ ప్రచారంలో తొడుగొట్టారు. ఓటర్లను ఆకర్షించేందుకు రాహుల్ డెలివరీ బాయ్ వంటివేషాలు కూడా కట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంచేశారు. ఇక ఇతర పార్టీలపరంగా ప్రచారం జరిగినా ప్రధానపోటీ ఈరెండు పార్టీలమధ్యనే జరిగింది. ఇక మూడోపార్టీగా ఉన్న జెడిఎస్ ఈసారి ప్రచారంలో వెనుకబడిందనే చెప్పాలి. పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం కుమారస్వామి, మాజీ ప్రధాని దేవెగౌడ తదితరులతోపాటు ఇతర కీలక నేతలుప్రచారంచేస్తున్నారు. పలువురు కన్నడ నటులు కూడా ఈ రెండుపార్టీలతరపున అభ్యర్థులకోసం ప్రచారంనిర్వహించారు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా తమ పార్టీ మద్దతు తప్పదని సంకీర్ణ ప్రభుత్వం ఖాయం అన్న ధీమా జెడిఎస్‌లో వ్యక్తంఅవుతోంది. ఎన్నికల సర్వేలు ఓమొగ్గు కాంగ్రెస్‌పార్టీకే ఓటర్లు అనుకూలంగా ఉన్నారని బాహాటంగానే చెప్పాయి. దీనితో బిజెపి ఫోకస్ మరింతపెరిగింది. కర్ణాటకలో ప్రభుత్వంపై వ్యతిరేకత భారీ ఎత్తున ఉన్నట్లు గుర్తించింది. దీనికితోడు ఓటర్లలో నెలకొన్న నిరుద్యోగం, పేదరికం కూడా పార్టీని ఓటమి పాలుచేయగలవన్న భావన వ్యక్తం కావడంతో పేఆంక్షలు ప్రాజెక్టులరూపంలో కుమ్మరించి ఉపాధికల్పనకు పెద్దపీటవేసింది. మొత్తం 224 అసెంబ్లీస్థానాలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహిస్తుండటం, 12వ తేదీనే ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించడంతో ఇప్పుడు ప్రధానపార్టీలన్నీ తమ ఓటుబ్యాంకును పదిలక్షించుకునే కార్యక్రమాలలోపడ్డాయి. ప్రస్తుత అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీకి 119 మంది ఎమ్మెల్యేలుండగా కాంగ్రెస్‌పార్టీకి 75, జెడిఎస్‌కు 28 స్థానాలున్నాయి. ఇప్పుడు పార్టీఫిరాయింపులతోపాటు బాహాటంగానే ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. మెజార్టీమార్కు 113 స్థానాలు దాటి కనీసం 120 స్థానాలైనా దక్కించుకోవాలనే కృషిలో ఇపుడు పార్టీలు తలమునకలవుతున్నాయి. గతంలోకంటెను తిరుగుబాటుతనో ఎదురయినా కూడా ప్రభుత్వాన్ని ధోరణిని విధంగా సీట్లు సాధించే లక్ష్యంతో ప్రధానపార్టీలు కృషిచేస్తున్నాయి. కర్ణాటక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలన్నీ కూడా ఇప్పుడు పార్టీల జెండాలతో రెపరెపలాడుతున్నాయి. మోడీ పర్యటన సందర్భంగా బెంగళూరు నగరాన్ని కాషాయ మయం చేసేశారు.

# రాజకీయాలకు స్ఫూర్తి రోశయ్య

>>వారం ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచామృతాలతో రోశయ్య కాంస్య విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన క్రమంలో రోశయ్య పెద్ద కుమారుడు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునలు రోశయ్య కాంస్య విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శ వంతంగా కొనసాగిందన్నారు. తన నియోజకవర్గంలో ప్రాధాన్యతను సంతరించుకున్న రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటులో తోడ్పాటు నందించిన నూకల వెంకట వేణుగోపాలరావు, నంబూరు కృష్ణమూర్తిల జన్మస్థలం కూడా తన నియోజకవర్గమే కావడం తనకు ఆనందంగా ఉందన్నారు.

తెనాలిలో అవరణాబుక్కుడు రాజకీయ మేధావి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని ఈ ప్రాంతం నుంచి రాజకీయాల్లో రాణించాలనుకునే వారికి పార్టీలు ఏవైనా రోశయ్య రాజకీయ ప్రస్థానం స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజానాయకుడు కొణిజేటి రోశయ్య ఆశయాలను ఆర్యవైశ్య సంఘీయులు ముందుకు తీసుకువెళు తున్న తీరు ముదావహమన్నారు. ఆదర్శ ప్రాయమైన రాజకీయ జీవితం గడిపి తనకు లభించిన పదవులకు వన్నె తెచ్చిన కొణిజేటి రోశయ్య మాలాంటి వారికి ఆదర్శప్రాయులన్నారు. జెబిటి కొట్ల బజారు ఇక నుండి కొణిజేటి రోశయ్య మార్గంగా పిలవబడుతుందని ఈ మార్గానికి ముఖద్వారం ఏర్పాటు చేయడంలో కూడా తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. నల్లం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణు గోపాలరావు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠ చేయాలన్న తలంపు రావడంతో నంబూరు వెంకట కృష్ణమూర్తి వితరణతో విగ్రహాన్ని ఇవ్వడం జరిగిందని, మందిర నిర్మాణం తన వంతుగా చేపట్టడం జరిగిందని అన్నారు.

విగ్రహ ఏర్పాటు విషయంలో జెబిటి కొట్ల బజారుకు కొణిజేటి రోశయ్య మార్గంగా కౌన్సిల్‌లో తీర్మానించే విషయంలో తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య కాంస్య విగ్రహం చెంత పుష్పులుంచి నివాళులర్పించారు. అదే విధంగా టిడిపి నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నూరు నాగసూర్య శేఖర్, గాంధీ ఆశ్రమ వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి, సంగిరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాస రావు, ఉప్పల వరదరాజులు, మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పార్టీలకు అతీతంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# నేడు హైదరాబాద్‌కు ప్రియాంకగాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ టూర్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేటకుచేరుకోనున్నారు. బేగంపేట నుంచి రోడ్డు మార్గాన ఎల్బీనగర్ చౌరస్తాకు చేరుకుంటారు. అక్కడ శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి అర్పిస్తారు. ఎల్బీనగర్ నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకుంటారు. సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో వివిధ ప్రమాదాల్లో చనిపోయిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా సాయం అందించనున్నారు. ప్రియాంక ప్రసంగం 20 నుంచి 25 నిమిషాల పాటు ఉంటుంది. సభ ముగిసిన తర్వాత... బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు. ప్రియాంకగాంధీకి తెలంగాణలో ఇది తొలి రాజకీయ సభ కావడంతో విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రియాంక ఆ రోజు తనకున్న టైట్ షెడ్యూల్‌లో అతి తక్కువ సమయం మాత్రమే తెలంగాణకు కేటాయించగలిగారు.ఒక విధంగా ఆమె సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మొత్తంగా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంఘర్షణ సభలో ప్రియాంకగాంధీ 45 నుంచి 50 నిమిషాల పాటు గడపనున్నట్లు వెల్లడించారు. ప్రియాంక సమక్షంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. బట్టి పాదయాత్ర ముగింపులో ఉంది. ఆదివారం రాత్రి నగరంలోని ఎల్‌బినగర్‌కు చేరుకుంది. సోమవారం ఉదయం ఎల్‌బి నగర్ నుంచి సరూర్‌నగర్ వరకు పాదయాత్ర చేస్తారు.



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం కర్ణాటకలోని కమలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిత్రం

# ఫైల్స్ ఇవ్వండి

>>సృష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78 కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించ కుండా జాప్యం చేసినందుకుగాను సర్ ఛార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సంస్థలకు 2022 ఆగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

# పది నియోజకవర్గాల్లో మోడీ ఎన్నికల మెగార్యాలీ!

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధానిమోడీ తన ఫోకస్ మొత్తం రాష్ట్రంపైనే పెట్టారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర ర్యాలీ నిర్వహించి 13 నియోజకవర్గాలను కవర్‌చేసిన ప్రధానిమోడీ ఆదివారం కూడా పదినియోజకవర్గాలపరిధిలో ఎన్నికల ర్యాలీనిర్వహించారు. నీట్ పరీక్ష జరుగుతుండటంతో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ర్యాలీని కుదించారు. పదికిలోమీటర్లమేర ర్యాలీని ఆదివారం నిర్వహించారు. పోలింగ్‌కు మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో బిజెపి రాష్ట్రంలో తన పట్టును ఎలాగైనా కొనసాగించేందుకు తాపత్రయ పడుతోంది. మరోపక్క కాంగ్రెస్‌పార్టీకి ఎన్నికల్లో ఆదరణ పెరుగుతోందని ప్రభుత్వ వ్యతిరేకత ప్రజలను కాంగ్రెస్‌వైపు మళ్లిస్తోందన్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మోడీ తనవంతుగా విస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం పది గంటలకు కెంపెగౌడ విగ్రహం వ్దనుంచి బయలుదేరింది. హెచ్‌ఎఎల్ రెండో స్టేజ్, ఓల్డ్‌మద్రాసురోడ్డుమీదుగా ట్రినిటీ సర్కిల్‌కు చేరి 11.30 గంటలకు ముగిసింది. బెంగళూరు వ్యవస్థాపకుడు కెంపెగౌడ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం సెంట్రల్ బెంగళూరులో ర్యాలీనిర్వహించి ఐదునియోజక వర్గాలను చుట్టుముట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మోడీ ర్యాలీతీసారు. కేంద్ర సహాయ మంత్రి రాజ్‌చంద్రశేఖర్, బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసి మోహన్‌లు మోడీ వెంట పర్యటనలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బిజెపి ఏర్పాటుచేసిన నాలుగు బహిరంగసభల్లో ప్రసంగిస్తారని బిజెపి నేతలు వెల్లడించారు. కర్ణాటక ఎన్నికలకు మే పదవ తేదీ వెళుతుంది. లెక్కింపు మే 13వ తేదీ నిర్వహిస్తారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 639752
2nd Prize Rs.7000/- 84137
3rd Prize Rs.3500/-
12719 17221 17453 19597 24218
25152 28184 61293 73963 77854
4th Prize Rs.200/-
0272 1416 2391 5410 6177 6562 6695
7234 9809 9984
5th Prize Rs.100/-
0454 4745 6432 6653 7318 7512 7805
7948 8252 9629
6th Prize Rs.50/-
0358 0948 2467 4719 5934 7535 8894
0418 0964 2834 4814 6079 7677 9205
0459 1070 2973 4893 6259 7755 9343
0558 1313 3004 4934 6531 7764 9361
0601 1339 3088 4962 6666 7938 9411
0609 1516 3109 5047 6741 7986 9535
0610 1538 3111 5269 6939 8083 9627
0640 1793 3714 5272 7026 8240 9745
0714 1836 4016 5338 7136 8303 9815
0717 2179 4124 5398 7153 8584 9830
0767 2194 4145 5661 7198 8670
0787 2214 4370 5819 7228 8680
0800 2233 4453 5833 7383 8719
0864 2238 4560 5842 7408 8742
0895 2313 4659 5851 7502 8745

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 485623
2nd Prize Rs.7000/- 69042
3rd Prize Rs.3500/-
11361 11441 13744 29538 37191
46308 56968 81813 86250 91977
4th Prize Rs.200/-
0130 1258 3516 4679 5475 6099 6184
6838 6918 9271
5th Prize Rs.100/-
2202 2276 4911 5545 7410 7678 8144
8511 8792 9273
6th Prize Rs.50/-
0117 1808 2993 4991 6059 7526 9249
0271 1867 3044 5153 6100 7566 9345
0322 1899 3099 5252 6332 7656 9362
0360 1984 3267 5273 6431 7707 9407
0393 2004 3323 5334 6512 8023 9625
0429 2014 3388 5445 6522 8026 9661
0606 2364 3486 5464 6667 8053 9669
0646 2521 3616 5566 6724 8269 9776
0755 2535 3719 5631 6881 8423 9894
0899 2751 3844 5722 7019 8434 9954
0926 2758 4339 5727 7174 8506
1296 2774 4381 5746 7202 8821
1458 2901 4412 5757 7311 8911
1587 2960 4443 5800 7363 8998
1644 2964 4591 5842 7462 9157

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:07/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 779387
2nd Prize Rs.7000/- 54907
3rd Prize Rs.3500/-
07682 14903 15467 47743 51573
56100 59288 61760 81304 99168
4th Prize Rs.200/-
0466 1742 1834 3022 3181 4586 6149
8136 8437 9268
5th Prize Rs.100/-
0875 3329 4544 5027 5261 7677 7855
8134 8442 9884
6th Prize Rs.50/-
0025 1565 2556 3707 5432 7569 9002
0312 1659 2646 3739 5472 7607 9016
0348 1672 2665 3935 5750 7643 9057
0380 1750 2881 4092 5989 7756 9172
0431 1842 2926 4130 6115 7792 9237
0440 1976 2960 4173 6165 7831 9762
0513 2033 3078 4237 6279 7852 9791
0617 2060 3303 4423 6305 7873 9833
0667 2111 3451 4647 6412 8178 9849
0751 2223 3465 4717 6551 8253 9944
1131 2293 3466 4807 7056 8278
1261 2350 3516 4859 7397 8430
1373 2473 3518 4870 7430 8607
1394 2501 3573 5110 7479 8870
1468 2539 3621 5115 7489 8899

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 536244
2nd Prize Rs.7000/- 47736
3rd Prize Rs.3500/-
03474 12476 21150 25707 40370
53083 65249 82466 85404 90826
4th Prize Rs.200/-
0177 2023 2487 2852 3087 4033 4335
6568 7166 9617
5th Prize Rs.100/-
0348 1439 4441 7137 7320 7367 8025
8392 9423 9934
6th Prize Rs.50/-
0027 1608 3213 4579 5885 7384 9127
0077 1793 3283 4589 5926 7470 9203
0316 1865 3358 4803 6002 7625 9272
0435 2010 3391 4834 6012 7775 9393
0479 2124 3415 4886 6061 7931 9454
0615 2233 3496 5138 6110 8121 9455
0747 2465 3539 5271 6161 8181 9753
0895 2468 3636 5543 6219 8188 9767
0901 2489 3679 5559 6326 8290 9890
0920 2563 3729 5566 6339 8399 9894
0997 2805 3849 5610 6574 8401
1159 2935 3933 5683 7051 8402
1196 2982 4113 5719 7103 8528
1368 3061 4255 5746 7115 8794
1592 3094 4533 5860 7374 8934

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 116980
2nd Prize Rs.7000/- 42199
3rd Prize Rs.3500/-
16621 34787 43855 44609 46852
56161 57235 72267 87084 93824
4th Prize Rs.200/-
1788 2213 4228 5477 5820 6225 6365
6777 8261 9778
5th Prize Rs.100/-
0858 1510 2144 2605 4972 5212 6197
8238 9365 9543
6th Prize Rs.50/-
0117 1450 3297 4813 6444 7878 9506
0173 1504 3409 4836 6474 8078 9517
0368 1586 3471 4856 6531 8345 9526
0444 1881 3512 4904 6538 8406 9588
0484 2271 3516 5024 6550 8413 9652
0503 2408 3658 5091 6834 8427 9756
0518 2456 3702 5102 6853 8456 9771
0549 2643 3806 5313 6929 8511 9850
0653 2651 3821 5690 7037 8513 9868
0718 2855 3993 5863 7069 9024 9978
0801 2918 4008 5969 7172 9044
0855 3146 4014 6011 7267 9183
0962 3179 4233 6064 7529 9225
1162 3263 4427 6263 7593 9373
1394 3273 4641 6276 7723 9374

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 964645
2nd Prize Rs.7000/- 93478
3rd Prize Rs.3500/-
01417 17006 32808 46273 51662
53539 55382 56924 81216 99227
4th Prize Rs.200/-
0442 0836 3203 4004 5325 5518 5546
6145 7892 8489
5th Prize Rs.100/-
0997 1397 1586 1623 4433 6245 7232
8854 9325 9621
6th Prize Rs.50/-
0157 1457 3334 4275 5403 6753 8475
0288 1561 3336 4355 5429 7037 8576
0390 1570 3350 4481 5432 7416 8628
0409 1765 3468 4516 5503 7494 8817
0525 1916 3532 4520 5539 7496 8836
0696 2024 3580 4585 5611 7571 9181
0710 2113 3779 4700 5754 7651 9441
0763 2230 3914 4799 5794 7741 9705
0952 2459 4026 4800 5867 7765 9794
1047 2887 4056 4912 5900 7789 9901
1110 2965 4135 4959 6087 7862
1128 3075 4190 4985 6202 7887
1248 3102 4229 5039 6313 8061
1292 3240 4235 5055 6665 8142
1400 3304 4274 5348 6716 8368

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 267217
2nd Prize Rs.7000/- 82049
3rd Prize Rs.3500/-
02599 04159 13567 16964 23340
27176 44040 62097 66283 79835
4th Prize Rs.200/-
2796 3345 4332 4564 6643 7316 7519
8313 9493 9569
5th Prize Rs.100/-
2012 2397 2832 2855 4206 5023 5100
5341 6146 6759
6th Prize Rs.50/-
0001 1324 3126 4546 5861 7983 9087
0011 1477 3314 4604 6168 8048 9137
0040 1673 3357 4630 6173 8107 9221
0214 1680 3370 4723 6229 8119 9263
0328 1803 3429 4838 6241 8310 9433
0387 2106 3488 4929 6469 8340 9489
0481 2197 3553 5046 6525 8407 9522
0654 2266 3638 5049 6578 8474 9540
0719 2342 3724 5211 6819 8630 9712
0748 2493 3842 5230 7134 8632 9818
0856 2859 3880 5258 7570 8884
1070 2981 3894 5591 7585 8986
1117 3008 4072 5631 7714 9012
1311 3032 4315 5659 7810 9013
1319 3118 4369 5684 7936 9031

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 885329
2nd Prize Rs.7000/- 75617
3rd Prize Rs.3500/-
10442 11693 19007 19996 41103
55766 66566 73395 78903 99066
4th Prize Rs.200/-
0611 2532 3936 4125 5756 6432 7121
8086 8373 8626
5th Prize Rs.100/-
0077 1248 3376 5688 6094 6680 7757
7894 7917 9505
6th Prize Rs.50/-
0302 1807 3317 4726 6675 7750 9340
0308 1879 3485 4728 6690 7780 9379
0393 1918 3633 4930 6696 7788 9450
0443 1927 3685 4939 6862 7876 9490
0596 2070 3823 5131 6937 7989 9555
0768 2114 3837 5630 6997 7993 9564
0862 2115 3983 5657 7073 8056 9593
0940 2137 4000 5711 7157 8107 9683
1368 2202 4105 5742 7243 8729 9838
1407 2344 4219 5760 7343 8973 9972
1521 2726 4287 5899 7425 9082
1562 2778 4304 6048 7508 9095
1620 2874 4450 6294 7639 9143
1627 3047 4527 6480 7645 9164
1675 3213 4621 6562 7663 9322

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 669618
2nd Prize Rs.7000/- 45330
3rd Prize Rs.3500/-
10970 18233 21983 45597 48383
78749 79383 80858 82305 95658
4th Prize Rs.200/-
1070 1315 1874 2435 4574 4665 5349
6136 6405 9129
5th Prize Rs.100/-
1619 2059 3215 4722 6288 6541 6614
7067 8598 9186
6th Prize Rs.50/-
0110 1852 2892 4136 5348 6892 9117
0121 1946 2950 4208 5360 7286 9190
0204 2036 2971 4255 5361 7442 9219
0395 2180 2994 4356 5395 7488 9330
0523 2329 3023 4504 5484 7494 9478
0580 2330 3073 4568 5495 7761 9588
0984 2382 3110 4606 5578 7777 9629
1149 2457 3174 4687 5888 7786 9782
1216 2496 3359 4755 6209 7917 9853
1309 2567 3506 4866 6233 8010 9940
1343 2676 3599 4948 6254 8290
1532 2679 3600 5024 6633 8439
1704 2772 3642 5058 6764 8581
1747 2785 3650 5093 6822 8917
1805 2825 3918 5269 6837 8969

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 135712
2nd Prize Rs.7000/- 73921
3rd Prize Rs.3500/-
02330 09161 15090 17027 69501
74255 75370 77582 81775 93346
4th Prize Rs.200/-
2171 2970 3601 4405 4559 6314 6712
7665 8523 9874
5th Prize Rs.100/-
1185 1406 1848 1979 2488 5233 6684
6812 7341 9516
6th Prize Rs.50/-
0082 1844 3402 4916 6564 7794 9410
0085 1993 3584 5340 6915 7873 9439
0441 2141 3701 5362 6964 7893 9580
0508 2228 3777 5391 7064 8088 9640
0604 2243 3820 5394 7124 8385 9680
0722 2261 3949 5514 7309 8386 9735
1004 2364 3986 5592 7325 8582 9817
1033 2557 4186 5757 7380 8588 9843
1122 2558 4234 5872 7411 8625 9856
1396 2572 4409 5945 7522 8724 9950
1451 2598 4439 6097 7558 8768
1477 2711 4487 6267 7696 9213
1722 2940 4634 6320 7699 9249
1765 3251 4641 6452 7723 9287
1838 3349 4794 6499 7781 9310

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 351703
2nd Prize Rs.7000/- 62619
3rd Prize Rs.3500/-
16721 27846 38228 38738 49589
51144 62228 73428 84960 95412
4th Prize Rs.200/-
1195 2155 2765 3211 3299 6182 6439
6680 7305 9990
5th Prize Rs.100/-
0489 2425 2885 5291 6551 6586 6879
8678 8685 8862
6th Prize Rs.50/-
0099 1732 2815 5023 6534 7732 9276
0201 1807 3025 5137 6644 8070 9301
0272 1902 3140 5150 6654 8141 9476
0511 1949 3234 5265 6774 8172 9492
0564 1970 3388 5319 6815 8180 9499
0580 2082 3519 5353 6846 8287 9530
0704 2294 3749 5749 7047 8531 9610
0971 2344 3787 5764 7205 8533 9762
1113 2371 3958 5829 7230 8633 9840
1322 2428 3969 5923 7313 8646 9886
1346 2457 4050 6111 7357 8817
1416 2467 4081 6188 7376 9058
1475 2634 4105 6245 7472 9070
1498 2780 4366 6302 7639 9137
1556 2785 4691 6361 7678 9151

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 859328
2nd Prize Rs.7000/- 61121
3rd Prize Rs.3500/-
15858 26407 26851 37692 48949
59648 61650 72795 83570 94407
4th Prize Rs.200/-
1116 1656 2328 3635 4009 4312 5040
7504 8537 9835
5th Prize Rs.100/-
0875 1008 2361 3463 7283 7503 7648
9352 9759 9940
6th Prize Rs.50/-
0002 1193 2610 4597 5982 7924 8959
0143 1218 2664 4710 6025 7986 8976
0163 1397 2918 4862 6235 8007 9565
0212 1513 3055 4920 6421 8013 9573
0354 1657 3180 4998 6736 8117 9599
0596 1734 3449 5185 6793 8161 9612
0610 1836 3476 5352 6945 8300 9823
0822 1995 3829 5361 6969 8463 9970
0842 2119 3859 5374 6973 8492 9972
0877 2223 3899 5509 7658 8505 9986
0911 2245 3943 5743 7708 8513
0916 2258 3952 5795 7731 8514
1143 2377 4023 5833 7886 8645
1164 2412 4417 5899 7907 8798
1166 2464 4451 5922 7911 8932

# వానముంపులో 'వెలిగొండ'

>>హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద నీటి ప్రవాహం 18 కిలోమీటర మేర ప్రయాణించి టన్నల్ 1, టన్నల్ 2 ఎగ్జిట్ పాయింట్ల వద్దకు చేరుకుని 15 అడుగుల ఎత్తు ఐదుమీటర్ల మేర ఒక లక్ష 73 వేల క్యూబిక్ మీటర్ల వర్షపు నీరు నిలిచిపోయిందని దీంతో సొరంగాల లోపల వేసిన విద్యుత్ సరఫరా సైతంఅంతరాయం కలగడంతో సొరంగం పనులు నిలిచిపోయాయని అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులు పునరుద్ధరించాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. 15 అడుగుల ఎత్తు ఐదు మీటర్ల వరకు వ్యాపించి నిలిచిన వరద నీటిని 485 హార్స్ పవర్ గల 9 మోటార్ల ద్వారా వెలుపలికి పంపుతున్నట్లు అధికారులు గుత్తేదారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నీటిని తోడేందుకు మరో వారం రోజులు పడుతున్నప్పటికి అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ 9 మోటార్లతో పాటు మరో 9 మోటార్లు ఏర్పాటు చేసి రేపు లేదా ఒకటి, రెండు రోజుల్లో నిల్వ నీటిని పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. వచ్చిన వరద నీటితో సొరంగాల్లో నీరు ఉండటం వలన రైలు పట్టాలు, యంత్రాలు నీటిలో మునిగిపోయాయని, దీంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయని మంత్రిసురేష్ తెలిపారు. ఏది ఏమైనప్పటికి మరమ్మత్తు పనులు రేపటిలోగా చేసి సొరంగాల పనులు యధావిధిగా జరుగులాగున గుత్తేదారులు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇక్కడి పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకే అనుకున్న సమయానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సురేష్‌తో పాటు ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు షేక్ అబుతాలిం, మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల వైఎస్సార్సీ మండల కన్వీనర్ ఘంటావెంకటరమణారెడ్డి, వైఎస్సార్సీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, ఘంటా గురవారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, కొత్తూరు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, పులి వేముల గాలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పౌర సేవల విస్తరణ

>>ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్. యునెస్కో వంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సి వుందన్నారు. ఈ క్రమంలో మనం ఎంత వరకు ఎంత వరకు లక్ష్యాలను చేరుకుంటు న్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు. లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి విషయంలో నిశిత పరిశీలన చేయాల్సి వుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు. ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. సచివాలయాల రోజు వారి పనితీరుపై జిల్లా కలెక్టర్లుకు. సంబంధిత విభాగ నిర్దేశిత జాయింట్ కలెక్టరుకు పర్యవేక్షణ ఉండాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హత ఉండి వాటి ప్రయోజనాలను అందుకొని వారిని గుర్తించి, సంబంధిత లబ్దిని అందించాలన్నారు. గ్రామ సచివాలయంలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఎటువంటి ప్రభుత్వ సేవైనప్పటికి గ్రామ సచివాలయంలో లభిస్తుందనే దిశలో ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు 521పైగా పౌరసేవలు అందుబాటు లో ఉంచామన్నారు. కనీసంగా 300ల వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మరిన్ని సేవలను సచివాలయ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు. బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు. అందువలనే తాము కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలని ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వారి సేవలకు, వారు చేస్తున్న పనికి అత్యంత గుర్తింపును ఇవ్వాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు, గ్రామ, వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు., గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్ధవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్ధిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు.. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్ప్లే చేయాలన్నారు. అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ధి, ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు, ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు.

## వారం - వర్జ్యం

**8-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి
తదియ రా.07-17; జ్యేష్ఠ రా.08-18
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** ఖర్చులధికం. ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. వర్చలు ఫలిస్తాయి..

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థానచలన సూచనలున్నాయి.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ విజెసాగర్ బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీపెరిగింది. ఓవైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపు రేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్‌గదికూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది.ఈ దోపిడికి సంబంధించి ఇటీవల ఇక్కడ మీఎస్‌పితో మీ స్పందన కార్యక్రమంలో భక్తులను లాడ్జిల యజమానులు ఎలా దోపిడీ చేస్తున్నారో కొందరు వివరించారు. ఈ అంశం తమ పరిధిలో లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు,మామూళ్లను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**సామన్య భక్తుల తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తులనుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



## 16న సంపూర్ణ సుందరకాండ

# అఖండ పారాయణం

### హనుమజ్జయంతి ఉత్సవాలకు అంజనాద్రి ముస్తాబు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం ఏడుకొండలపైన మరో దివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు, శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించింది. ఈ నేపథ్యంలో అంజనాద్రిలో గత రెండు సంవత్సరాలుగా హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. యాదాద్రి తరహాలో అంజనాద్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రెండు సంవత్సరాల క్రిందట టిటిడి ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు ఆలయ అభివృద్ధికి, యాత్రికులకు సౌకర్యాల కల్పనకు భూమిపూజ పనులు కూడా మొదలుపెట్టింది. అవసరాల మేరకు పనులు చేపట్టేందుకు శ్రీకారం పడింది. కానీ కొన్ని అనివార్యకారణాల వల్ల ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ హనుమజ్జయంతికి కూడా అదనపు ఏర్పాట్లతోనే టిటిడి సరిపెట్టనుంది. ఇదే సమయంలో దివ్యక్షత్రం అంజనాద్రిలో జరిగే హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం జరిపించేందుకు టిటిడి సమాయత్తమవుతోంది.
16వతేదీ ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు నిరాటంకంగా అఖండ పారాయణంలో 2,900శ్లోకాలను పండితులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియ జేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్లిన విధంగా పండితులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ రోజు ఎస్వీబిసి ఈ సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రత్యక్షప్రసారం చేయనుంది.



## భగవన్నామస్మరణతోనే భక్తులకు ముక్తి

### దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానంద

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే భక్తులకు మోక్షం కలుగుతుందని, ముక్తిమార్గం లభిస్తుందని మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతోనే లోకంక్షేమంగా ఉంటుందని, ప్రజలు సిరిసంపదలతో విరాజిల్లుతున్నారని అన్నారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన గణపతిసచ్చిదానంద స్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి వెంకన్న దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రైతును హతమార్చిన ఏనుగులు

### కుప్పం సరిహద్దు తమిళనాడు కృష్ణగిరిలో ఘటన

**కుప్పం, మే 7 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ఓ రైతును రెండు ఏనుగులు హతమార్చాయి. ఈసంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి నగరం సమీపంలోని కుందార్సనపల్లి వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం సమీపంలోని చెరువు వద్దకు రెండు ఏనుగులు చేరాయి. వాటిని దారి మళ్లించేందుకు అటవీ అధికారులు, స్థానికులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో చెరువు నుంచి బయటకు వచ్చిన రెండు ఏనుగులు సమీపంలోని కుందార్సనపల్లి వద్ద వ్యవసాయ పొలంలో ఉన్న రైతు పెరుమాళ్ '(65)ను హతమార్చాయి. ఓ ఏనుగు పెరుమాళ్‌ను తన దంతంతో పొడిచి పైకి ఎత్తి కిందకు పడేయడంతో అతని ప్రేగులు బయటకు వచ్చేశాయి. దీంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.

## ఇద్దరు యువతుల ఆత్మహత్యాయత్నం

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**నాయుడుపేట, మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా నాయుడుపేట మండలం తిమ్మాజికండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నదివద్ద ఇద్దరు యువతులు కూల్‌డ్రింక్‌లో గుళికలు కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఓజిలి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముమ్మడి రజిత (20), సమీప బంధువైన బట్టా యామినిలు స్కూటీ నేర్చుకునేందుకు వెళుతున్నామని చెప్పి నాయుడుపేటకు వచ్చారు. స్వర్ణముఖి నది వద్ద వారి వెంట తెచ్చుకున్న గుళికలను తిని కొంతసేపటి తర్వాత తాము గుళికలు సేవించినట్లు యామిని తండ్రి సురేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దాంతో సురేష్ 108కు సమాచారం అందించి కుటుంబ సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని వారిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో రజిత చికిత్స పొందుతూ మృతిచెందింది. యామిని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

# 72 గంటల్లో ధాన్యం కొనుగోలు చేయాలా?

### ఏప్రిల్ 16 నుంచే నిరంతరాయంగా కొనుగోళ్లు

### అకాల వర్షాలతో నిబంధనల సడలింపు

### రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం సిటీ, మే 7, ప్రభాతవార్త:** 72 గంటల్లో ధాన్యం కొనుగోళ్ల చేయాలని అల్టిమేటం ఇవ్వడం హాస్యాస్పదమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో ఆదివారం జక్కంపూడి రాజా మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 16 నుంచి రబీ ధాన్యం కొనుగోళ్ల నిరంతరాయంగా సాగుతుంటే ఇప్పుడు కొత్తగా 72గంటల గడువుతో అల్టిమేటం ఇవ్వడం ఆయన రాజకీయ దురాగతాన్ని బహిర్గతం చేస్తోందన్నారు. అసలు చంద్రబాబు గోదావరి జిల్లాల పర్యటన పరమార్థం చిట్‌ఫండ్ వ్యవహారాల్లో నిబంధనలు ఉల్లంఘించి, సిఐడి కేసులో ఇరుక్కుని, సెంట్రల్ జైలు పాలైన తమ పార్టీ నేతలను పరామర్శించుకోవడానికేనని స్పష్టం చేశారు. మొదటి పంట అయిన ఖరీఫ్‌ను ముందుగానే ప్రారంభించేలా సిఎం జగన్ ప్రణాళిక రూపొందించారని, జూన్ 1కే ఖరీఫ్ పంటకు నీరివ్వడం ఇందులో భాగమేనన్నారు. అకాల వర్షాలు ప్రస్తుత రబీ సీజనులో రైతులకు తీవ్ర నష్టాన్ని కల్గించాయన్నారు. రబీ పంటకు సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం 11,014 కోట్లు ఖర్చుచేస్తే, 74,69,981 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, నాలుగేళ్ల వైఎస్సార్ ప్రభుత్వ హాయాంలో గత ప్రభుత్వం రైతులకు చెల్లించవల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు, కోటి 31 లక్షల 83వేల 454 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 24,488 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని రాజా వివరించారు.
51లక్షలకు పైగా అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వం 4.31 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం 9.97 లక్షల మంది నుంచి ధాన్యం కొనుగోలు చేసిందని రాజా వివరించారు. అన్ని రకాలుగా రైతులకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ అంకెలు రుజువు చేస్తున్నాయన్నారు. 26 జిల్లాలకు గానూ 13 జిల్లాల్లో వర్షాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, ప్రజలకు అన్నం పెడుతున్న రైతన్న నష్టపోకూడదని, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని సిఎం జగన్ ఆదేశించాన్నారు. సిఎం జగన్ పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే చంద్రబాబు నాయుడు కోడిగుడ్డుపై ఈకలు పీకే చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.
సుమారు 11వేల రైతుభరోసా కేంద్రాలను తీర్చిదిద్దారన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 6వతేదీ నాటికి 1,18,466 టన్నుల ధాన్యం కొనుగోళ్ల జరిగాయని, ఇప్పటివరకూ రూ.64.33 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మరో రూ. 115 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉందన్నారు. సగటున 10 రోజుల్లోపు రైతు ఖాతాలకు సొమ్ము చేరుతోందని వివరించారు. గత ఎన్నికల్లో వచ్చిన 23 సీట్లు కూడా వచ్చే అవకాశం టిడిపికి లేదన్నారు. పార్టీ కనుమరుగై కార్యాలయానికి తాళాలు వేసుకునే పరిస్థితి ఎదురవుతుందని గుర్తించాలని జక్కంపూడి రాజా హితవు పలికారు.

# శివయ్యసేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి




వెండి కిరిటాలు అందిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

### వెండి కిరీటాలు బహూకరణ

**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కుటుంబసమేతంగా పూజలు జరిపించుకున్నారు. రాహుకేతుదోష నివారణ దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో జ్యూడిషియల్ శాఖకు చెందిన ప్రముఖులు వస్తున్నారు.
ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి పి.సుధా కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు.

**వెండి కిరిటాలు బహూకరణ:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ న్యాయమూర్తి పి.సుధా వెండి కిరిటాలు విరాళంగా తెచ్చారు.వాటిని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయాధికారులకు అందించారు. ఈకార్యక్రమాల్లో ఆలయానికి చెందిన సూపరింటెండెంట్ నాగభూషణం, వెంకటస్వామి, సుదర్శనం నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని



ఏర్పేడులో ఐఐటి పరిసరాల్లో హెలిపాడ్‌ల ఏర్పాటుకు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు,సెక్యూరిటి సిబ్బంది

### హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**శ్రీకాళహస్తిరూరల్,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థలను ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితమివ్వటానికి త్వరలో వస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు సెక్యూరిటి సిబ్బందితో కలసి స్థల పరిశీలన జరిపారు. 2015లో అప్పటి కేంద్ర ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం కలసి తిరుపతి పుణ్యక్షేత్రం సమీపంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిష్టాత్మక రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,స్థానిక నాయకుడుమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థల ఏర్పాటుకు నిర్ణయించారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:**
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్లదూరంలోని ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాలకృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2016 నుంచి విద్యాసంస్థలను తాత్కాలిక ప్రాతిపదికన తిరుపతికిసమీపంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శ్రీకారం చుట్టారు. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. నాడు ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు,స్మృతి ఇరాని హాజరయ్యారు.ఏర్పేడు సమీపంలో మరో ప్రపంచంగా 'ఐఐటి భవనాలను' తీర్చి దిద్దారు.రూ.850కోట్లతో ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం,గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతోపాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**ప్రధాని పర్యటనకు పరిశీలనలు:**
శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు వద్ద నిర్మించిన ఐఐటిని జాతికి అంకితం చేయటానికి ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నట్లు సమాచారం అందింది.ఈ నెలలోనే ఆయన పర్యటన ఉంటుందని భావిస్తున్నారు. 2014 ముందు బిజెపి నాయకుడుగా నరేంద్ర మోడీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకున్నారు. బహుశా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ఏర్పేడు పర్యటనతో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శిస్తారా? అనేది చర్చించుకుంటున్నారు.

## బెంగళూరు వెంకన్న ఆలయంలో సుందర పుష్కరిణి




**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రం బెంగుళూరునగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో 7లక్షల రూపాయలతో సుందరంగా పుష్కరిణిని నిర్మించారు. ఆలయం ఆవరణలోనే కల్యాణకట్టను ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. బెంగుళూరు స్థానిక సలహామండలి అధ్యక్షుడు సంపత్ రవి నారాయణన్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ అడిగ, కార్యదర్శి భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు. బెంగళూరులోని వయ్యాలికావల్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణి, కల్యాణకట్ట తిరుమలకు రాలేని భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఆలయంలో కల్పించామని ఛైర్మన్ తెలిపారు. కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయ కేంద్రం, టిటిడి ఉత్పత్తుల విక్రయ కేంద్రం, టిటిడి సేవా టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు. బెంగళూరులోని టిటిడి కల్యాణమండపంలో జరుగుతున్న ఎస్వీబిసి స్టూడియో పనులను ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పరిశీలించారు.

## అన్నమయ్య గొప్పసామాజిక వేత్త

### భూమన సుబ్రమణ్యం రెడ్డి



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని దృష్టిలో మనుషులంతా సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటిచెప్పిన మహనీయుడు తాళ్ళపాక అన్నమయ్య గొప్పసామాజికవేత్త అని శ్వేత మాజీ సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి చెప్పారు. 600 సంవత్సరాల క్రితం అప్పటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అన్నమయ్య గళం విప్పారని అన్నారు. పలు సంకీర్తనల్లో ఆనాటి గ్రామీణ పరిస్థితులు, పాడిపంటలు, సాగునీరు, కుటుంబసంబంధాలు తదితర అంశాలను తెలియజేశారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలుండాలని నొక్కి చెప్పారని తెలిపారు. అన్నమాచార్యకళామందిరంలో జరుగుతున్న అన్నమయ్య 615వ జయంతి ఉత్సవాల్లో ఆదివారం జరిగిన సభలో అన్నమయ్య-సామాజికత అంశంపై ఉపన్యసించారు. అన్ని మతాలవారు శ్రీవేంకటేశ్వరస్వామిని కొలిచారని చెప్పారు. అన్యమతాలకు చెందిన ప్రభువులు, రాజులు తిరుమల సందర్శించినప్పుడు వెంకన్నకు సమర్పించిన కానుకలను కొండపై ఇప్పటికీ చూడవచ్చున్నారు. బెంగుళూరుకు చెందిన ఆచార్య జిఎస్ మోహన్, తిరుపతికి చెందిన జి.నాగేశ్వరనాయుడు బృందం అన్నమయ్య సంకీర్తలను ఆలపించారు.

### మణిపూర్‌లో తెలుగు విద్యార్థులను కాపాడడంలో

## ప్రభుత్వం విఫలం: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 7, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను ఆదుకునేందుకు ఎపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులను కాపాడటంలో లేదని టిడిపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగువారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. వైఎస్సార్సీపీ మాత్రం అవినీతి సంపాదన, అక్రమ కేసులే ప్రధాన అజెండగా మలుచుకుందని ఆరోపించారు.తెలుగు విద్యార్థుల సమస్యలు మీకుపట్టవా? రంగులువేయడం కోసం, పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గానీ ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోరా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రత్యేక విమానాల్లో తిరిగే ముఖ్యమంత్రి మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఒక ప్రత్యేక విమానం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

## నేటి నుంచి బెల్గాం ఎక్స్‌ప్రెస్ మణుగూరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 7 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా, ప్రస్తుతం బెల్గాం-సికింద్రాబాద్-బెల్గాంల మధ్య తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల వరకు ప్రయోగాత్మకంగా మణుగూరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాం నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 ఆదివారం నుంచి ఈ నెల 31 వరకు సికింద్రాబాద్‌నుంచి ప్రతిరోజు తెల్లవారు జామున 05-25/40, భువనగిరి ఉదయం 06-14/15, జనగాం 06-41/42, ఖాజీపేట 07-43/45, వరంగల్ 7-53/55, కె.సముద్రం 07-59/8-00, మహబూబాబాద్ 08-59/09-00, డోర్నకల్ 09-23/25, మణుగూరుకు మధ్యాహ్నం 12-50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెల్గాం వెళ్లే నెంబర్ 07336 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08 సోమవారం నుంచి జూన్ 01 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 3:40 గంటలకు మణుగూరు నుంచి బయల్దేరి, భద్రాచలం రోడ్ సాయంత్రం 4:50/05:00, డోర్నకల్ 06:03/05, మహబూ బాబాద్ 06-19/20, కె.సముద్రం 06-31/32, వరంగల్లు 07-28/30, ఖాజీపేట 07-50/52, జనగాం 08-37/38, భువనగరి 09-09/10, సికింద్రాబాద్ రాత్రి 10-20/30 గంటలకు బెల్గాంకు బయల్దేరుతుంది. ఈరైళ్ల రాకపోకలవేళలకు సంబంధించి, బెల్గాం-బేగంపేట-బెల్గాంల మధ్య వేళల్లో ఎలాంటి మార్పులులేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ఆగని మాటల యుద్ధం

చర్చలు సంప్రదింపులే లేనివిధంగా రెండుదేశాలమధ్య గడచినకొన్నేళ్లుగా కొనసాగిన పరిస్థితులు నెలకొన్న తరుణంలో షాంఘై సహకార సంస్థ సదస్సుకు దాయాది దేశం నుంచి విదేశాంగశాఖమంత్రి మొట్టమొదటిసారి హాజరయ్యారు. ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టోజర్దారి భారత విదేశాంగమంత్రి జైశంకర్‌లమధ్య మళ్లీ మాటల యుద్ధం తప్పలేదు. చర్చలద్వారానే పరిస్థితులను చక్కబెట్టుకోవాలని దాయాది ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు మంచిదే అయితే కాశ్మీర్‌పై చేసిన ప్రస్తావనకు భారత విదేశాంగమంత్రి కౌంటర్ ఇచ్చారు. ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న హోదాను కాశ్మీర్‌కు కల్పించాలన్న డిమాండ్‌ను తీసుకువచ్చిన భుట్టో తీరుచూస్తుంటే ఇప్పటికీ కాశ్మీర్‌కోసమే కుట్రలుచేస్తున్నట్లు స్పష్టంగాకనిపిస్తోంది. సంప్రదింపులతో పరిష్కారానికి తాము సిద్ధమేనని చెపుతున్న పొరుగుదేశం భారత్ గడ్డపైకి వచ్చినా అదేతీరు అదేధోరణి అవలంభించిందని చెప్పకతప్పదు. షాంఘైసహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి ఇతర దేశాలతోపాటు పాక్ ప్రతినిధిగా భారత్‌కు వచ్చిన ఆదేశ మంత్రి బిలాలవల్ భుట్టోజర్దారి వచ్చారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తూ భారత్ పైకి రెచ్చగొడుతూ దాడులకు తెగబడుతూ ఇరుదేశాల మధ్య చర్చలుకూడా లేనిస్థితిలో ఉన్న తరుణంలో భుట్టో పర్యటన ఇపుడుచర్చనీయాంశంగా మారింది. ఇరుదేశాలు డిజిటల్ విప్లవం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం, అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడులు ఇతర వాణిజ్యఅంశాలు కీలకంగా చర్చించుకోవాలని అజెండా రూపొందించినా సమావేశంలో కాశ్మీర్ ప్రస్తావనకు సైతం తీసుకురావడం ఇపుడు ఇరుదేశాలమంత్రులమధ్య వాగ్యుద్ధానికి దారితీసింది. పాక్ మంత్రి పర్యటన సందర్భంగా ఇరుదేశాలమంత్రులమధ్య జరిగిన మాటల యుద్ధంచూస్తుంటే చర్చలకు ఎక్కడా తావులేదన్న వాతావరణమే కనిపించింది. బిలావల్ భుట్టో జర్దారిని ఉగ్రవాదాన్ని పెంచిప్రోత్సహించే దేశ ప్రతినిధిగా భారత మంత్రిజైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి బాధితులైనవారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతినిధులతో కలిసి కూర్చుని చర్చలుజరపడం కల్ల అని స్పష్టంచేసారు. కుట్రదారులతో కూర్చుని చర్చలేమిటన్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ తీరుతోనే ఇద్దరుమంత్రుల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలుకూడా జరగలేదు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌సెక్టార్‌లో ఐదుగురు సైనికులు చనిపోయిన సంఘటన జరిగిన తరుణంలోనే భారత్‌లో పాక్‌మంత్రి పర్యటన ఇపుడు చర్చలకు తావిచ్చింది. చర్చలు సంగతి అటుంచితే 2011తర్వాత భారత్‌లో మళ్లీ పాక్‌మంత్రి పర్యటించారు. ఆనాటి విదేశాంగమంత్రి హినా రబ్బాని ఖర్ భారత్‌లో పర్యటించి చర్చలుజరిపారు. మంత్రి హోదాలో సర్తాజ్ అజీజ్ 2016లో పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల మధ్యదౌత్య, సంబంధాలు పునరుద్ధరించుకోవాల్సిందిపోయి పాక్ మళ్లీ అదేధోరణిలోవ్యవహరించింది. పుల్వామా ఘటన తర్వాత ఇరుదేశాలమధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే వాతావరణం ఉంది. ఈ తరుణంలో కూడా భారత్ తన దౌత్యనీతిని ప్రదర్శించిందనే చెప్పాలి. పాక్ విదేశాంగమంత్రిని సాదరంగా ఆహ్వానించింది. సదస్సులో విదేశాంగమంత్రి ఉగ్రవాదాన్ని సమిష్టిగా ఎదుర్కొనాలని, సమిష్టి కార్యాచరణ, ప్రణాళికలతోనే ముందుకుపోవాలని భారత్ విదేశాంగమంత్రి వెల్లడిస్తే పాక్‌మంత్రి తనధోరణిలో తాను ప్రసంగించడం ఆశ్చర్యపరిచింది. తన పర్యటన ద్వారా ప్రతి ముస్లింఉగ్రవాది అనుకునే భావన తొలగిపోతుందని విశ్వసిస్తున్నామని, భారత్‌తో ఇప్పటికీ చర్చలు సంప్రదింపులకు తాము సిద్ధమేనని ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న స్థాయిని కాశ్మీర్‌కు కల్పించాలని, ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలని, ముస్లిం మైనార్టీలకు రక్షణ పెంచాలని చేసిన వ్యాఖ్యలు పొరుగుదేశం అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమే. భుట్టో, జైశంకర్‌లమధ్య ద్వైపాక్షిక భేటీ జరగకపోయినా ఇరువురునేతలమధ్యమాటలయుద్ధం మాత్రం పతాకస్థాయిలోనే జరిగింది. ఉగ్రవాదంపరంగా పాకిస్థాన్‌ప్రతిష్ట ఆదేశ విదేశీకరెన్సీ రిజర్వులకంటేవేగంగా తగ్గిపోయిందని, తీవ్ర ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న ఆ దేశం ఇపుడు అప్పులోకోసం ప్రతిదేశం తలుపుతడుతున్నదని జైశంకర్ చేసినవ్యాఖ్యలు భుట్టోకు సూటిగా తగిలాయి. ప్రతిష్టాత్మకమైన జి20దేశాల సదస్సును వచ్చే సెప్టెంబరులో గతంలో ఎన్నడూలేని విధంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతున్న భారత్ ముందుగా సన్నద్ధ సమావేశాలు కూడా భారీస్థాయిలోనే నిర్వహిస్తోంది. ముందుగా జరిగిన షాంఘై సహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సు ఈ సదస్సులోభాగమే. అయితే ఇతర ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, కజికిస్తాన్, కిర్గిజ్, వంటిదేశాలతోపాటు పాకిస్థాన్, భారత్‌లు కూడా ఈ కూటమిలో శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. చైనాపాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌కోసమే ఈ కూటమి ఆవిర్భవించిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే భారత ఆక్రమిత కాశ్మీర్ గుండా ఈ కారిడార్ వెళుతుండటం పై భారత్ తీవ్ర అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియ జేసింది. ఈకోణం నుంచి చూస్తే ఆక్రమిత కాశ్మీర్‌లో కార్యకలాపాల ద్వారా ఇపుడు కాశ్మీర్‌వైపు పాకిస్థాన్ ఫోకస్ పెంచిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇరుదేశాల మధ్య కనీసం మాటలు కూడా లేనిస్థాయిలో ఆదేశమంత్రి భారత్ పర్యటనలో అయినా కనీసం రెండుదేశాలమధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు కూడా కనీసం జరగలేద నిపిస్తోంది. అసలు పాక్‌మంత్రి ఎప్పుడూ కూడా కాశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని ఎప్పటికైనా సాధిస్తామని చేసిన ప్రకటనలు కూడా ఈసందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితిలో నిత్యం కాశ్మీర్ పైనే గళం విప్పి భంగపడుతున్న పొరుగుదేశం ఇపుడు ఎస్‌సిఒ సదస్సులో కూడా తన హుందాతనాన్ని కాపాడుకోలేకపోయిందని చెప్పవచ్చు.

రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.




ఆస్కార్ అమెరింగర్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడినని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు



### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వడగళ్ల వాన వల్ల అన్ని గ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి, అరటి పండ్లతోటలు పూర్తిగాదెబ్బతిన్నాయి. అకాల వర్షాల వల్ల అపార నష్టాన్ని కలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతి మించిపోయింది. అంతా పాదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూ లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమ దందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లోచిక్కుకొని ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న వార్తలు వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-జి.నవీన్‌కుమార్, హైదరాబాద్

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యం కోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15 నెలలుగడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆదిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులులోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసినప్రభుత్వం కార్యాలయం నిర్వ హణ గాలికి వదిలేయడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యమెందుకు?

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగు పర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థా గత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు. ఆఖరుకు పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకుచేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చేపర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులుఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్ హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-ఎన్.రమణ, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు కంట నీరు దేశానికి అరిష్టం

**దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీ కరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవ హరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మనదేశంలో గ్రామీణ పేదల అభ్యున్నతికి భూమి యాజమాన్యం కీలకం. బ్రిటిష్ వలసవాదం నుండి స్వాతంత్ర్యం పొందిన డెబ్బై సంవత్సరాల తరువాత కూడా ధనిక భూస్వామ్యవర్గాలు విస్తారమైన భూమిని ఆక్రమించగా 80 శాతం మంది రైతులు, వ్యవసాయ కౌలుదార్లు కొద్దిపాటి భూమిని మాత్రమే కలిగిఉన్నారు. పేదరిక నిర్మూలన ప్రక్రియలో వ్యవసాయోత్పత్తి అలాగే ఉత్పాదకతను గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా పెంచడంలో భూమిలేని పరిస్థితి వారికి ప్రధాన అడ్డంకి. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అమలును సౌకర్యవంతంగా విస్మరించి భూ సంస్కరణల అజెండాను కూడా తారుమారు చేశాయి. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూమిని, ఆహారాన్ని అమ్ముకోదగిన వస్తువులుగా మార్చడానికి తోడ్పడ్డాయి. దక్షిణాసియాలో మిలియన్ల మంది పేద రైతులనూ భూమిలేని గ్రామీణ పేదలను దూరం చేశాయి. మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు. రైతులకు భూమిని పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో భూ సంస్కరణలు ప్రతిపాదించారు. భూమి లేని వారికి కొంత భూమిని అందించి చిన్న రైతులుగా మార్చడమే అసలు ఉద్దేశం. కానీ ఇది మన దేశమంతటా విజయవంతంగా అమలు కాలేదు. చాలా తక్కువ పరిమాణంలో భూమి ఉన్న రైతులు దానిని లాభదాయకంగా ఉపయోగించలేని పరిస్థితుల్లో వాటిని వేగంగా కోల్పోతున్నారు. 1960వ దశకం చివరిలో హరిత విప్లవం, ఆహారోత్పత్తిని పెంచింది. అయితే గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు అలాగే ధనిక భూస్వాముల మధ్య అసమానతలు కూడా పెంచింది. దేశంలో భూ సంస్కరణల ఫలితాలు వేగంగా తిరోగమిస్తున్నాయి. భూస్వామ్య దోపిడీకి, బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా కార్మికవర్గంతో కలిసి పోరాడిన రైతాంగానికి చాలా ద్రోహం జరిగింది. 1950 ప్రారంభంలో తెలంగాణ (పశ్చిమ బెంగాల్)లో భూ యాజమాన్యంలోని అసమాన భూపోరాటాలు సమగ్రంగా అలాగే ప్రజానుకూలమైనవి కానందు వల్ల వాటి అమలు బలహీనంగా, టోకెన్ పంపిణీకి దారితీసింది. చివరిగా గ్రామాల్లో భూమి యాజమాన్యం నిర్మాణంలో గణనీయంగా మార్పుఏమీ జరగలేదు. అధిక మొత్తంలో భూమి ధనిక రైతాంగం, మధ్య తరగతి రైతు వర్గాల చేతుల్లోనే ఉండిపోయింది. వెనుకబడిన దళిత, నిమ్నవర్గాలకు చెందిన చిన్నపాటిరైతులకు కొద్దిపాటి భాగం మాత్రమే అందుబాటులోకి వచ్చింది. అసలు సెంటు వ్యవసాయ భూమిలేని వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కాలక్రమంలో ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల వైఫల్యంతో మిగులు భూములు ప్రభుత్వం జప్తు చేసింది. సాగు భూమిలో కేవలం 2.1 శాతం భూమి మాత్రమే అతి తక్కువగా పేదలకు పంపిణీచేశారు. చాలా భూమి పెద్దమొత్తంలో ధనిక రైతుల ఆధీనంలో కొనసాగుతుంది. కొన్నిచోట్ల చట్టవిరుద్ధంగా అధికార ప్రతిష్టంభనలో భాగంగా కోర్టు వివాదాల్లో చిక్కుకొని అపరిష్కృతంగా మిగిలిపోయింది. చట్టపరంగా వివాదాలులేని మిగులు భూములను, భూమిలేని రైతులకు పంపిణీ చేయాలన్న ఆలోచనే నెరవేరలేదు. నేషనల్ శాంపిల్ సర్వే, 2020 ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు భూస్వాములకు చెందిన దాదాపు పది లక్షలఎకరాల భూమిలో 84.2శాతం భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని, ఆయా రాష్ట్రాల్లో 1960-70లలో అఖిల భారత కిసాన్‌సభ పోరాటాలు చేసింది. అలాగే ఈ సమస్యను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ భూ సంస్కరణలను ప్రధాన ఎజెండాగా మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చింది. ఈపోరాటాల కారణంగా భారతప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణల అమలును పునఃపరిశీలించవలసి వచ్చింది. ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు చేశారు. భూపరిమితి చట్టంచేశారు. మరికొంత భూమి భూస్వాముల నుండి జప్తు కూడా చేశారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో పేదరికం, నిరుద్యోగం అధికంగాఉన్న గ్రామాల్లో భూమి పంపిణీ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది. 2020 నాటికి చిన్న, సన్నకారు రైతులు 84.2 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమినే కలిగి ఉన్నారు. చిన్న, సన్నకారు



రైతులు కలిసి సొంతంగా సాగు చేసుకుంటున్నారు. పంట విస్తీర్ణంలో 47.3శాతం మాత్రమే మిగిలిన 52.7 శాతం పెద్ద, మధ్య తరగతి వర్గాల రైతుల వద్ద ఉండిపోయింది. తెలంగాణలో 1973 భూసంస్కరణల చట్టం వ్యవసాయ హోల్డింగ్స్‌పై సీలింగ్ నిబంధనల ప్రకారం అమలు చేశారు. 2.0హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉండి మొత్తం రైతుల జనాభాలో 13.8 శాతం ఉన్నారు. భూమి కలిగిన ధనికరైతులు 47.3 శాతం కలిగి ఉన్నారు. పంట భూమి పంపిణీలో వివిధరాష్ట్రాలలో భూయాజమాన్య నిర్మాణంలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. పంజాబ్, బీహార్‌లలో 80 శాతం భూమి కేవలం 10 శాతం ధనిక భూస్వాముల ఆధీనంలో ఉంది. అయితే తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటకలలో 55 శాతం వ్యవసాయ భూమి 10శాతం ధనికుల ఆధీనంలోఉంది. భారతదేశంలో కేవలం 4.9శాతం మందిరైతులు 32శాతం వ్యవసాయ భూమిని నియంత్రిస్తున్నారు. ఒక పెద్దరైతు చిన్నపాటి రైతు కంటే 45 రెట్లు ఎక్కువ భూమిని కలిగి ఉన్నారు. నాలుగు మిలియన్ల ప్రజలు లేదా 56.4 శాతం గ్రామీణ కుటుంబాలు భూమిలేనివారుగా మిగిలిపోయారు. మొత్తం నికరపంట విస్తీర్ణంలో దాదాపు 82 శాతం సారవంతమైన, నీటిపారుదల భూమి అగ్రశ్రేణిధనిక రైతుల స్వాధీనంలో ఉంది. దేశంలో చిన్న, సన్నకారు రైతుల వద్ద ఉన్న భూమి తక్కువ సారవంతమైన, ఎక్కువగా వర్షాధార సాగు భూమిగా ఉంది. చాలా మంది రైతులు తమ భూమిని కోల్పోవడంతో వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. చిన్న, మధ్యతరహా రైతులు తమ భూమిని కోల్పోవడానికి గల కారణాలలో సాగుఖర్చు పెరగడం ముఖ్యమైనది. రసాయన ఎరువులు, డీజిల్ విత్తనాల అధిక ధరలు రైతులు భరించలేకపోవడం. మార్కెట్లో దోపిడీ, పెద్ద అగ్రి బిజినెస్ కార్పొరేషన్ల ద్వారా చిన్న రైతులు ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల, కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్‌లో వ్యవసాయక ఉత్పత్తులకు విలువ లేకపోవడంతో చిన్న, సన్నకారురైతులు గ్రామీణ రుణ భారానికి గురయ్యారు. చిన్నరైతులను స్థానభ్రంశం చేసి కార్పొరేట్ యాజమాన్యానికి భూమిని అప్పగించడానికి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చడానికి భూ సంస్కరణల నమూనాను పూర్తిగా తారుమారు చేయబడింది. రైతుల ఆదాయం 2018-19లో వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ నికరఆదాయం రూ.8,337. కానీ వ్యవసాయ కుటుంబాల నెలవారీ ఆదాయంలో దాదాపుసగం ఇతర రంగాలలో, వ్యవసాయ కూలీలుగా సంపాదించినవి. కూలీ ఆదాయం పంటల సాగు నుండి కాకుండా కూలీ పని, పాడి పశువులు, కోళ్ల పెంపకం ద్వారా సంపాదించినందున ఇది పెద్ద మార్పు కనపడుతుంది. ఒకహెక్టారు కంటే తక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాలకు బయటి పంటలసాగు ప్రధాన వనరుగా మారింది. ఆదాయ నష్టం, విద్యావైద్య ఖర్చుల భారంతో రైతులు అప్పులపాలై తమ భూములను తక్కువ ధరలకే అమ్ముకుంటున్నారు. ఈభూమిని రియల్‌ఎస్టేట్ లాబీలు లేదా పెద్ద సంస్థలు లేదా ధనిక భూస్వాములు స్వాధీనం చేసుకుంటున్నారు. రైతుల కౌలుదారుల సంఖ్యపెరగడం సాగుకు అధికఖర్చులు కావడం పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో రైతులు భూములు కోల్పోవడానికి, రైతులు పేదలుగా మారడానికి ప్రధాన కారణాలు. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 127.3 మిలియన్లు భూమిని కలిగి ఉన్న రైతులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో భూమిని కలిగిఉన్న రైతులసంఖ్య 8.6 మిలియన్లు తగ్గింది. భూమిలేని, చిన్న రైతులు కౌలు రైతులుగా మారారు. తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో దాదాపు 40 శాతం వరకు ఇదే పరిస్థితులలో ఉన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో భూమి పంపిణీ జరిగింది. దేశవ్యాప్తంగా వామపక్షాలు చేసిన భూ ఆక్ర మణ పోరాటాలతర్వాత ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, త్రిపుర, పంజాబ్, తమిళనాడులలో రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణలను అమలు చేశాయి. భారతదేశం అంతటా 68.72 లక్షల ఎకరాల భూమి సీలింగ్ మిగులుగా ప్రకటించబడింది. ఇందులో 60.27 లక్షల ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగా, 2006 వరకు 48.99 లక్షల ఎకరాలనుపంపిణీ చేశారు. దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీకరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవహరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి. ●

# రిజర్వేషన్లలో బిసిల వెనుకబాటు

దుండ్ర కుమారస్వామి

భారతదేశ జనాభాలో సింహభాగం ఉన్న వెనుకబడిన తరగతులు కేంద్ర విధానాలతో ఇంకావెనుకబాటుతనం నుంచి విముక్తులు కాలేకపోతున్నారు. కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మరినా ప్రజల తలరాతలలో మార్పు రాకపోవడం ఇది భారతదేశ ప్రజల కర్మ. వెనుకబడిన తరగతుల ప్రజలు కోరుకున్నంత శాతం రిజర్వేషన్స్ ఇంకా ఇవ్వలేదు. ఆ డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం ఎన్నో సంఘాలు ముందుకు వచ్చాయి. ఎన్నో సంఘాలు ఉద్యమబాటలో నడుస్తూ ఉండడం కూడా మంచి పరిణామం. సమాజంలో వ్యాపార, ఉపాధి రంగాల్లో బిసిల శక్తిని తక్కువ చేసి చూడకూడదు. దేశ భవిష్యత్తుకు బీసీలే మూలకారణమని కూడా కేంద్ర ప్రభుత్వాలు గమనించాలి. ఏరంగంలో అయినా బిసిలు రాణిస్తూ ఉన్నారు. కానీ చాలా వరకు ప్రజలు ఇంకా వెనుకబడే ఉన్నారు. గుంపులో గోవిందయ్యల్లా నిస్తేజంగా బీసీలు ఉండటానికి కేంద్రవిధానాలేమూలం. బీసీల అభివృద్ధికి తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందుకు వచ్చినా కేంద్ర ప్రభుత్వం దెబ్బకు వెనక్కు వెళ్లకతప్పడం లేదు. బీసీలకు రాజ్యాధికారం లక్ష్యందిశగా పయనం సాగుతున్నా ఆలక్ష్యం దూరం పెరుగుతూనే వస్తోంది. సమాజ ప్రగతి రథపగ్గాలు పట్టే సత్తా బీసీలకు ఉన్నా వారికి తెలియకుండానే ఆ పగ్గాలను కొన్ని శక్తులు లాక్కుంటూవస్తున్నాయి. రాజ్యాధికారం వారు అనుభవిస్తూ బీసీలను పల్లకీ మోయడానికి ఉపయోగిస్తూ వస్తున్నారు. ఒక పథకం ప్రకారం అగ్రకులాల పెద్దలు బీసీలను తొక్కేస్తూ వస్తున్నారు. బీసీలందరూ కలిస్తేనే అనుకున్నది సాధిస్తాం. రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఎప్పుడూ తెలుసుకుంటారో ఎప్పుడు ఐక్యంగా ముందుకు వస్తారో. బీసీలు తమ హక్కుల సాధన, రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తున్నారు. అయితే కొంతవరకే ముందుకువచ్చి ఆగిపోతూ ఉన్నారు. కొన్ని వృత్తుల వారు లేదా కొన్ని రంగాలకు చెందిన వారికే బీసీ హక్కుల సాధన అవసరమా? అలా అనుకోకూడదు తెగించి ముందుకు రావాలి. అందరూ కలిసి ఓ గొడుగు కిందకు వస్తే ఎలాంటి శక్తినైనా ఎదిరించగలిగే సత్తా ఉన్నట్లే. ఇక పొలిటికల్ పార్టీలు ఓట్ల కోసం మాత్రమే బీసీలతో ఆడుకోకూడదు. వాడుకోకూడదు. బీసీల కోసం ఒక ఐక్యకార్యాచరణ సమితిని రూపొందించడానికి అన్నిసంఘాలు కలిసి ముందుకు రావాలి. బీసీల హక్కుల గురించిన అవగాహన క్షేత్రస్థాయికి వెళ్లాలి. క్షేత్రస్థాయిలో ప్రతి బిసి కుటుంబానికి బిసిరిజర్వేషన్లు హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఒక ఉద్యమంగా ముందుకు సాగాలి. పట్టణాల్లోనే కాదు గ్రామాలలో కూడా బిసి ప్రజలలో రాజ్యాధికార ఆకాంక్షను రగల్చాలి. అందుకు తగ్గట్టుగా వాళ్లను ఉద్యమానికి సిద్ధం చేయాలి. ఈ ఉద్యమంలో బీసీలలో ప్రతి కులం, ప్రతి రంగానికి చెందిన వారు సారధులుగా ఉన్నప్పుడు బీసీల హక్కుల సాధన, ఆశయాలు సాకారమయి తీరుతుంది. స్థానిక పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలి. బిసి కుల జనగణన జరిగి జనాభాపరంగా రిజర్వేషన్లు పెరిగితే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ కులగణన, రిజర్వేషన్ పరిధి పెంపుపైకేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. బీసీల్లో చైతన్యం వచ్చింది. మెజార్టీ ఓటర్లయిన బీసీలు కలిస్తే ఏపార్టీ అయినా గెలుస్తుంది. ఏ పార్టీనైనా గద్దె దించేసత్తా ఉంటుంది. బిసి జనాభా ప్రకారం అవకాశాల కోసం పోరాటం సాగుతూనేఉండాలి. కులాల వారి లెక్కలు తీయాలని కేంద్రప్రభుత్వాన్ని అన్ని పార్టీలు మొత్తుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయకుండా బిసి వ్యతిరేక వైఖరి అవలంభించడం మానుకోవాలి. కేంద్రప్రభుత్వం దిగిరాకపోతే బిసినేతలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలకోసం కులగణన అవసరముంది. కులగణనతో ఒక్కోకులం జనాభా, సాంఘిక ఆర్థిక రాజకీయ వివరాలు సేకరించివారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేఅవకాశం ఉంటుంది. అలా చేస్తే బీసీల అభివృద్ధికి బాటలు వేసినవారవుతారు. ●

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేయొద్దు!

దండంరాజు రాంచందర్‌రావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దారులు తెరుస్తూ తద్వారా సంక్షేమ రాజ్యం స్థాపించవచ్చునని ఆలోచనలో ఉన్నది. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కొత్త కొత్త విధానాలను అనుసరించడం ద్వారా ప్రైవేట్ రంగాలకు దారులు వేస్తున్నది. రాజకీయాలు, ఆర్థికాంశాలు ఎప్పటికీ విడదీయలేవు. ఇది ఏ దేశమైనా స్వభావం, స్వభావాన్ని నిర్ణయించి బహిర్గతం చేసే రాజకీయ ఆర్థిక వ్యవస్థ. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం భారతీయ రిజర్వుబ్యాంకుతో కలిసి పనిచేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ చేతులకు అప్పగించాలనే ప్రభుత్వం మరోసంకల్పం. ఇది భారతదేశాన్ని బ్యాంకు జాతీయీకరణకు కాలానికి ముందు తీసుకెళ్తుంది. అసమానత, పేదరికం, సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను కొంత మంది చేతుల్లోకి తీసుకువెళుతుంది. 2014 నుండి ఆర్థికవ్యవస్థ బాగా క్షీణించడం, దాని మూలాలు దారుణంగా బలహీనపడడం, ఆర్థిక వ్యవస్థను ప్రైవేటీకరించే ఆత్మహత్యా విధానం, స్వావలంబన భారతదేశ ఆవిర్భావానికి అపారమైన దోహదపడిన ఘనత కలిగిన వ్యూహాత్మక, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఈ ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వరంగాన్ని పణంగా పెట్టి ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి చర్యలవల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండవు. ఆర్థికవ్యవస్థ, సమాజంపై ఇటువంటి విధానాల ప్రతికూల పరిణామాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్నాయి. మార్కెట్ శక్తులు, ప్రైవేట్ రంగం, కార్పొరేట్లకు మరింత స్థలాన్ని అందించడం ద్వారా భారత పౌరులకు సామాజిక, ఆర్థిక న్యాయం ప్రమాదంలో పడింది. రైల్వేలు, బ్యాంకులు, నవరత్న కంపెనీలతో కూడిన ప్రభుత్వరంగ సంస్థలను ప్రభావితం చేస్తున్న మోడీ పాలన దూకుడు ప్రైవేటీకరణ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక న్యాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. మనదేశం విషయంలో ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం, లింగం వంటి వాటితో ఇప్పటికే చీలిపోయిన సమాజానికి ఆర్థిక అసమానతలు మరింత జోడించబడుతున్నాయని కొందరు విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది రిజర్వేషన్ విధానంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇది ఎస్సీ, ఎస్టీలు, ఒబిసిలు, వికలాంగులకు ప్రభుత్వరంగంలో ఉపాధి, విద్యను పొందకుండా చేస్తుంది. ప్రైవేట్



రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టం లేదు. ఇది రాజ్యాంగం నిర్ణయించిన చర్యలకు స్వస్తి పలికి సామాజిక న్యాయానికి ముగింపు పలికే ప్రయత్నం. ప్రైవేటీకరణపై ఆధారపడిన ఆర్థిక ప్రక్రియ ప్రస్తుత లోపాలను, కులం, పితృస్వామ్యం, లింగం వంటి అసమానతల నిర్మాణాత్మక రూపాలను తీవ్రతరం చేసే సంక్షోభాలను సృష్టిస్తుంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, 2008 ఆర్థిక సంక్షోభం నుండి రక్షింపబడటానికి కారణం అది పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరం కావడంవల్లనే. ప్రభుత్వరంగసంస్థలు, బ్యాంకులను ప్రైవేటీకరించడం ద్వారా మోడీ పాలన భారతదేశాన్ని జాతీయ, ప్రపంచ పరిణామాల బహుళ సంక్షోభాలకు మరింత హానిచేస్తున్నది. ఇది ఆర్థికవ్యవస్థ, సమాజం, రాజకీయాల విస్తృత స్థాయిలలో సంక్షోభాలను తీవ్రతరంచేస్తుంది. భారతదేశాన్నిప్రపంచ శక్తుల నియంత్రణకు సులభమైన లక్ష్యంగా చేస్తుంది. భారతదేశం తన ఆర్థిక పరపతిని కోల్పోతుంది. విస్తారమైన ప్రజలు మరింత పేదరికం, తీవ్రమైన కష్టనష్టాలను ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త జోసెఫ్ స్టిగ్లిట్జ్ భారతదేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకులను నియంత్రించే నియంత్రణ యంత్రాంగాలు కొన్ని అభివృద్ధి చెందినదేశాలను ముంచెత్తిన అనేక సంక్షోభాల నుండి దేశాన్ని స్వేచ్ఛగా ఉంచడంలో ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్పారు. కేంద్రం పాలన ఉద్దేశపూర్వకంగా ఇటువంటి వివేకవంతమైన పరిశీలనలను విస్మరించి, విధానపరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. ఇది భారత ఆర్థికవ్యవస్థను కుంగదీసింది. ప్రజలకు మొత్తం సమాజానికి కీడు చేసే పరిణామాలకు దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వరంగ ఆస్పత్రులు, ఆరోగ్య రంగంతోసహా ప్రభుత్వరంగంలోని సంస్థలు అత్యంత తక్కువ ఖర్చుతో ప్రజలను రక్షించడానికి ముందుకు వస్తాయని విధాన రూపకర్తలు ఆలోచన చేశారు. ప్రభుత్వరంగం దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించింది. ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడానికి బదులు, దానిని నిర్వీర్యం చేసే ఘోరమైన తప్పిదానికి కేంద్రం పాల్పడుతోంది. ఇది మొత్తం దేశానికి ప్రాణాంతకం. గ్రామీణ, పట్టణ ప్రాంత శ్రామిక ప్రజలు కేంద్రపాలన కొనసాగింపునకు బలమైన ప్రతిఘటనను ఏర్పాటు చేయాలి. ఆర్థిక, సామాజిక న్యాయానికి భరోసా ఇచ్చే సంక్షేమ రాష్ట్రంగా కొనసాగడానికి భారతదేశాన్ని రక్షించాలి. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడేందుకు సైద్ధాంతిక రాజకీయ నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. దేశాన్ని పెట్టుబడి ప్రైవేట్‌దారుల నుండి రక్షించుటకు స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ఆర్థికరంగ నిపుణులు రాజకీయ నాయకులు ఏకమై ప్రభుత్వరంగం ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకోవాలి. ●

# ఛత్తీస్‌గఢ్ మద్యం సిండికేట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి!




**రాయ్‌పూర్, మే 7:** రాష్ట్రంలో కొనసాగిన అక్రమ మద్యం సిండికేట్‌లో కీలకపాత్రపోషించింది ఐఎఎస్ అధికారి అనిల్ తుతేజా అని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఈ లిక్కర్ సిండికేట్ మద్యం వ్యాపారి అన్వర్ ధేబర్ ఆధ్వర్యంలో నడిచిందని, అవినీతి సొమ్ముకూడా ఎన్నికల కోసం వినియోగించారని ఆరోపించింది. 2019 నుంచి 2022 వరకూ లెక్కకురాని అక్రమ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో సుమారు 30నుంచి 40శాతం వరకూ ఉందని వెల్లడించింది. రాయ్‌పూర్‌లో ముందురోజు ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులు లిక్కర్ బిజినెస్‌మెన్ అన్వర్ ధేబర్‌కు రిమాండ్ ఇవ్వాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన్ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా నాలుగురోజులు ఇడి కస్టడీకి ఆదేశించింది. అక్రమ మద్యం కేసుకు సంబంధించి ఛత్తీస్‌గఢ్‌లో ఇడి అధికారులు, ఆదాయపు పన్నుశాఖల ప్రాసిక్యూషన్ ఫిర్యాదు ఆధారంగా కేసుల నమోదుచేసింది. అనిల్ టుటేజా మరికొందరు అధికారులపైన ఈ చర్యలు చేపట్టింది ఛత్తీస్‌గఢ్‌లో ఒకక్రిమినల్ సిండికేట్ పనిచేస్తోందని, కీలకమైన రాష్ట్రశాఖలు ప్రత్యేకించి ఎక్సైజ్‌శాఖ, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థ ఉన్నతస్థాయి నిర్వహణను నియంత్రించడం ద్వారా అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తోందని ఇడి ఆరోపించింది. సిండికేట్‌లో ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటువ్యక్తులు, రాష్ట్రప్రభుత్వ రాజకీయ అధికారులున్నారు. టుటేజా వ్యవహారాలను నిర్వహించేవారని అన్వర్‌తోపాటు ఈ అక్రమ సిండికేట్‌కు ఆయన కింగ్‌పిన్‌గా ఉన్నట్లు వెల్లడించింది. మద్యం వ్యాపారి అన్వర్ ద్వారా టుటేజాకు 14.41 కోట్లు డెలివరీచేసినట్లు నిర్దిష్టమైన డిజిటల్ ఆధారాలు న్యాయని వెల్లడించింది. మూడు రకాలుగా అక్రమ మద్యం సొమ్ము వసూలు చేసింది. రాష్ట్రంలో మద్యం సేల్ చేసినందుకు సరఫరాదారుల నుంచి అక్రమంగా కమీషన్ వసూలు చేయడం, ప్రభుత్వ దుకాణాలనుంచి అక్రిడ్ రికార్డ్ అకౌంటెండ్ కంట్రీ లిక్కర్ అమ్మకం రాష్ట్రంలో డిస్టిల్లర్లను నిర్వహించేందుకు అనుమతించేందుకు చెల్లించే వార్షిక కమీషన్ వీటిలో ఉన్నాయి. రాష్ట్రంలోని ఎక్సైజ్‌పాలసీని 2017లో సవరించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ దుకాణాలద్వారా రాష్ట్రంలో మద్యం రిటైల్‌చేసే బాధ్యతతో సృష్టించారు. 2019లో అన్వర్‌ఢేబర్ మేరకే అరుణ్‌పతి త్రిపాఠిని సిఎస్ఎంసిఎల్ మేనేజింగ్‌డైరెక్టర్‌గా నియమించినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. సిఎస్ఎంసిఎల్ ద్వారా సేకరించిన మద్యంపై వసూలుచేసిన లంచం కమీషన్‌ను పెంచదానికి కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల్లో ఎన్‌ఏవి మద్యం అమ్మకానికి అవసరమైన ఏర్పాట్లుచేసేందుకు త్రిపాఠికిబాధ్యతలు అప్పగించారని, ఈ ఆపరేషన్‌లో త్రిపాఠికి అన్వర్ సీనియర్ ఐఎఎస్ అధికారులు మద్దతిచ్చారని వెల్లడించింది. 2019లో డిస్టిల్లర్లు ఒక్కోకేసు కమిషన్‌కింద 75 చెల్లించాలని డిస్టిల్లర్లను డిమాండ్‌చేసినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. అయితే అన్వర్ ల్యాండింగ్ గేరట్లను దామాషా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారని ఇడి వివరించింది. సిండికేట్‌మద్యం కేసుల విక్రయాలపై భారీ మొత్తం కమీషన్‌వసూలుచేయడం ప్రారంభించింది. సేకరించిన మొత్తంలోఎక్కువభాగం అన్వర్‌కు ఇచ్చారు. ఆతను దానిలో ఎక్కువభాగాన్ని రాజకీయ పార్టీలో పంపకమున్నారు. 2019నుంచి 2022వరకూ రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లోసుమారు 30నుంచి 40శాతం ఈతరహా విక్రయాలే జరిగినట్లు ఇడి వివరాలలో తేలింది. డిస్టిల్లర్లు, స్థానిక ఎక్సైజ్ అధికారులకు చెల్లించిన తర్వాత అన్వర్ గరిష్టంగా మిగిలినమొత్తాన్ని 15శాతం తీసు కున్నాడు. తనకు మరియు టుటేజాకు ఉద్దేశించిన 15శాతం వాటాను తీసివేసిన తర్వాత ఆతను రాష్ట్రం లోని అత్యున్నతరాజకీయ అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ నాయకులకు సరఫరా చేసేవాడని ఇడి ఆరోపించింది. 2019నుంచి జరిగిన ఈ అవినీతిలో సుమారు రెండువేల కోట్లకుపైగా అవినీతి జరిగిందని ఇడి దర్యాప్తులో వెల్లడించింది. అన్వర్ తన పేరు బయటికి రాకూడదని తన అసోసియేట్ వికాస్ అగర్వాల్‌ను ఏర్పాటు చేసాడని ఇడి వెల్లడి చింది. ఆతను దుబాయ్‌లో ఉన్నాడని, అక్రమంగా సం పాదించిన సొమ్ములన్నీ పెట్టుబడులు పెట్టామని చెప్పారు. తన క్లయింట్‌వర్ల కేవలం రాజకీయ ప్రేరేపితమైన అన్వర్‌తరఫు న్యాయవాది రాహుల్ త్యాగీ శనివారం వాదనలు చేసారు.



## అందరూ మహిళలతోనే వచ్చే యేడాది రిపబ్లిక్‌డే కవాతు!

**న్యూఢిల్లీ, మే 7:** వచ్చే ఏడాది నిర్వహించే గణతంత్ర దినోత్సవ పెరేడ్‌ను పూర్తిగా మహిళలతోనే పెరేడ్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేస్తోంది. ఇందుకు సంబంధించి కంటింజెట్లు, మార్చింగ్, బాండ్లు, శకటాలు ప్రదర్శనలు అన్నింటినీ కూడా పూర్తిగా మహిళలతోనే నిర్వహించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆదివారం ప్రకటించారు. మిలిటరీ, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళాసాధికారతను పెంపొందించేందుకుగాను రిపబ్లిక్‌డే పేరేడ్‌ను వేదికగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రక్షణరంగంలోని అన్ని విభాగాలకు ఈమేరకు నోట్‌ను సర్క్యులేట్‌చేసారు. ప్రభుత్వశాఖలకు సైతం ఇదే సమాచారం అందించారు.

ఇప్పటినుంచే ఆ దిశకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపింది. కర్తవ్యపథ్‌లో ఈ పేరేడ్‌ను నిర్వహిస్తారు. గత మార్చినెలలోనే అన్నిశాఖలకు, మిలిటరీలోని అన్ని విభాగాలకు లేఖలు పంపించారు. 2024 రిపబ్లిక్‌డే కవాతును కేవలం మహిళలతోనే నిర్వహించాలని నిర్ణయం చామని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. హోంశాఖ, సాంస్కృతికశాఖ, పట్టణాభివృద్ధిశాఖలు ఈమేరకు ప్రణాళికలు వివరించారు. ఆర్మీ అధికారులు తమకు ఈలేఖ అందిందని, ఎలా అమలుచేయాలన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు. రిపబ్లిక్‌పెరేడ్ అంటేనే భారత సాయుధ సంపత్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆదేరోజు దేశ స్వాతంత్ర్య సమరయోధులను కూడా సత్కరిస్తుంది. రక్షణ రంగాలను, పారామిలిటరీయూనిట్లు ఇప్పటికే కంటింజెంట్‌కమాండర్లు, డిప్యూటీ కమాండర్లుగా మహిళలనే నియమిస్తున్నాయి. 2015లో మొట్ట మొదటిసారి అందరు మహిళలే ఉన్న కంటిం జెంట్‌ను త్రివిధ దళాల్లో రూపొందించి కవాతు చేయించారు.

2019లో కెప్టెన్ శిఖా సురభి మొట్టమొదటి మహిళా అధికారిగా ఆర్మీ స్టంట్ నిర్వహించారు. ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్‌లో ఆమె సభ్యురాలు. వచ్చే ఏడాది కెప్టెన్ తానియా షెర్గిల్ అందరు పురుషులే ఉన్న కంటింజెంట్‌ను పరేడ్ చేస్తారు. 2021లో ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనా కాంత్ మొట్ట మొదటి మహిళా యుద్ధవిమాన పైలట్‌గా పేరేడ్‌లో పాల్గొన్నారు.



## మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం!

### సిఎం కోన్రాడ్ సంగ్మా సమక్షంలో విలీనపత్రాల అందచేత

**షిల్లాంగ్, మే 7:** పీపుల్స్ డెమొక్రటిక్‌ఫ్రంట్ ప్రస్తుతం మేఘాలయలోని అధికారంలో ఉన్న నేషనల్‌పీపుల్స్ పార్టీలో విలీనం అవుతున్నట్లుప్రకటించింది. ముఖ్యమంత్రి ఎన్‌పిపి చీఫ్ కోన్రాడ్ సంగ్మా సమక్షంలోనే ఈ విలీనం జరిగింది. పిడిఎఫ్ విలీనానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ మైలియమ్‌లు ఇపుడు ఎన్‌పిపిలో అధికారికంగా చేరినట్లయింది. ఈ విలీనం సమిష్టికృషిఫలితంగా జరిగిందని, రాష్ట్ర ప్రజలకోసం ఈ విలీనంచేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ ఎం మైల్లియమ్ ఇతర మద్దతుదారు పిడిపినుంచి ఎన్‌పిపి కుటుంబంలోకి వచ్చారని, ఎన్‌పిపి పట్ల ఉన్న విశ్వాసం నమ్మకంతోనే విలీనానికి సిద్ధం అయినట్లు తెలిపారు. ఈ విలీనంతో ఎన్‌పిపి ఎమ్మెల్యేలు 60 మందిసభ్యులున్న శాసనసభలో 28కిపెరిగింది. పార్టీ నిక్కచ్చి మెజార్టీ సాధించేందుకు కేవలం మూడుసీట్లు మాత్రమే తక్కువగా ఉంది. 2023లో మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. గావని మైలిమ్ పిడిఎఫ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సోహ్రా అసెంబ్లీనియోజకవర్గంనుంచి నెగ్గారు. బంటీడార్ లింగ్డో కూడా మాక్రైన్రూ నియోజకవర్గం నుంచి గెలిచారు.

# ఒక్క ఆరోపణ రుజువు చేసినా ఉరేసుకుంటా : బ్రిజ్ భూషణ్





**న్యూఢిల్లీ, మే 7:** తనపై క్రీడాకారులు చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి రుజువు చేసినా తాను ఉరేసుకుంటానని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్ చేశారు. దేశానికి చెందిన టాప్ రెజ్లర్లు భజరంగ్ పునియా, వినేష్ ఫొగాట్, సాక్షి మాలిక్, తదితరులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని జంతర్‌మంతర్ వద్ద కొన్నిరోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిపై భూషణ్ స్పందించారు. ఒక్క ఆరోపణ నిరూపించినా ఉరేసుకుంటాను. ఈ విషయం ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వద్ద ఉంది. అందువల్ల దీన్ని గురించి ఎక్కువ మాట్లాడను. వారి వద్ద వీడియో ఆధారం ఏమైనా ఉందా అని నేను తొలిరోజు నుంచి అడుగుతున్నాను. బ్రిజ్‌భూషణ్ రావణుడివంటివాడా అని మీరు రెజ్లింగ్‌కు సంబంధించినవారిని ఎవరినైనా అడగండి. రెజ్లింగ్ కోసం, దేశం కోసం నాజీవితంలో 11 యేళ్లు వెచ్చించాను అని వ్యాఖ్యానించిన వీడియోను బ్రిజ్‌భూషణ్ విడుదల చేశారు.

సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 28న బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇది తమ తొలి విజయమని రెజ్లర్లు ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో బ్రిజ్‌భూషణ్ మాట్లాడుతూ తాను అమాయకుడినని అన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకముందన్నారు. మీకు జంతర్‌మంతర్‌లో న్యాయం జరగదు. మీకు న్యాయం కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. కోర్టులను ఆశ్రయించండి. కానీ, వారు ఈ విషయాన్ని ఇప్పటి వరకూ చేయలేదు. దూషణలు కొనసాగిస్తున్నారు. న్యాయస్థానం ఏది నిర్ణయించినా మేం అంగీకరిస్తాం అని బ్రిజ్ భూషణ్ తెలిపారు.

**రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం మద్దతు:** బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) మద్దతు ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి సంఘం నేతలు ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ సరిహద్దు రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీ నేతలు కూడా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు బయలుదేరడంతో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ జంతర్‌మంతర్ వద్ద గత 11 రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం వారికి సంఘాభావం తెలిపేందుకు పంజాబ్,హర్యానా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో టిక్రీ సరిహద్దు వద్ద రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ట్రాక్టర్లకు అనుమతి లేదని తిప్పి పంపుతున్నారు. ఒకరోజు సంఘీభావం తెలిపేందుకు తాము ఢిల్లీ వెళుతున్నామని, ఒవేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేతలు ఈ సందర్భంగా తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ్తామని ఎస్‌కెఎం తెలిపింది. ఈ నెల 11 నుంచి 18 వరకు అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా, తాలూకా కేంద్రాల్లో సభలు, నిరసన ర్యాలీలను చేపడ్తామని పేర్కొంది. గతంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీసరిహద్దుల్లో ఈ సంఘం సుదీర్ఘకాలం పాటు ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రష్యా కోరితే బఖుమట్ ప్రాంతం చెచెన్యా బలగాలకు అప్పగిస్తాం

### సుదీర్ఘకాలంగా రష్యానుంచి మాకు ఆయుధ కొరత ఉంది: రష్యా ప్రైవేటుసైన్యం వాగ్నార్-చీఫ్ ప్రిగోఝిన్



**బాకుమట్(ఉక్రెయిన్), మే 7:** ఉక్రెయిన్‌పై గడచిన 14 నెలలుగా దండయాత్రచేస్తున్న రష్యాసేనలకు మద్దతుగా వచ్చిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు,యుద్ధ తంత్రం మొత్తం అప్పగించేస్తామని రష్యాకు అల్టిమేటమ్‌జారీ చేయడంతో ఇపుడు చెచెన్యాకు చెందిన తిరుగుబాటు సేనలను రంగంలోకి దించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావిస్తున్నారు. ఇప్పటికే చెచెన్యాకు చెందిన అఖ్మట్ తిరుగుబాటుసేనల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే తాము అప్పగిస్తామని వాగ్నార్ చీఫ్ ప్రిగోఝిన్ స్పష్టంచేసారు. రష్యా రక్షణమంత్రిత్వశాఖ తమకు అవసరమైన ఆయుధసామగ్రిలో కేవలం 32శాతం మాత్రమే అందచేస్తోందని, గత ఏడాది అక్టోబరు నుంచి ఇదేపరిస్థితి ఉందని కేవలం ఆయుధ కొరత కారణంగానే తాము ఈ ప్రాంతాలను వీడనున్నట్లు తెలిపారు. బఖుమట్‌ను స్వాధీనంచేసుకున్న వాగ్నార్ యోధులకు రష్యా అధికారసేనలకు మధ్య వాగ్వాదాలు కూడా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం అని చెప్పారు. ముందురోజే వాగ్నార్‌నేత ప్రిగోఝిన్ తీవ్రస్థాయి విమర్శలతో షోయిగు, చీఫ్‌ఆఫ్ జనరల్‌స్టాఫ్ వలేరి గెరాసినమోవ్‌లపై విరుచుకుపడ్డారు. చెచెన్యాకు చెందిన కదిరోవ్ రమదాన్ ఆధ్వర్యంలోని ప్రైవేటుసైన్యం వస్తే తాము ఈప్రాంతాలను స్వచ్ఛందంగా అప్పగించేస్తామని కూడా ప్రిగోఝిన్ వెల్లడించారు. గతంలో పోపాస్నా, సివియరోడోనెట్స్క్ ప్రాంతాలుతోపాటు లిసిచాన్స్క్ ప్రాంతాల్లో పోరాటంతో తమ చెచెన్యా బృందాలతోపాటు వాగ్నార్ సైన్యం కూడా కలిసి పోరాటంచేసాయని కదిరోవ్ ఈ సందర్భంగా చెపుతూ వాగ్నార్ సైన్యం తీరును ప్రశంసించారు. గడచిన కొంతకాలంగా తమకు ఆయుధాలను సరిపడా అందించడంలేదని, దీనివల్ల యుద్ధం కొనసాగించడం, కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకున్నా తమ అధీనంలో కొనసాగించడం కూడా కష్టం అవుతున్నదని, ఇందుకు కేవలం రష్యా రక్షణ మంత్రిత్వశాఖదే బాధ్యత అని వాగ్నార్‌చీఫ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి రక్షణమంత్రి షెర్గేయి షోయిగుకు లేఖలు కూడా రాసారు. తాము స్వాధీనంచేసుకున్న ప్రాంతాలను రష్యా కోరితే చెచెన్ నేత రమజాన్ కదిరోవ్‌కు అప్పగిస్తామని కూడా వాగ్నార్‌చీఫ్ ప్రకటించారు.

ఈనెల పదవ తేదీలోపు ఉత్తర్వులు ఇస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బఖుమట్‌తోపాటు అఖ్మట్ బెటాలియన్‌ను కూడా అప్పగిస్తామని చెప్పారు. అఖ్మట్ బెటాలియన్ చెచెన్యా శక్తివంతమైన నేత కదిరోవ్ చేతిలో ఉన్నాయి. రష్యాకు చెందిన ముస్లిం మెజార్టీ రిపబ్లిక్ ఆఫ్‌చెచెన్యాను కదిరోవ్ 15 ఏళ్లపాటు నిరాఘాటంగా పరిపాలించాడు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆయుధాల కొరతకారణంగానే తమ కమాండర్లు, ఫైటర్లు వెనక్కిపోతామంటున్నారని చెప్పాడు.





## ఎంబిబిఎస్‌లో చేరిన 63యేళ్ల మహిళ..

**చెన్నై, మే 7:** ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో 63 యేళ్ల మహిళ పుదుచ్చేరిలోని కారైకాల్‌లోని ఓ వైద్య కళాశాలలో చేరి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లోని అమ్లా ప్రాంతానికి చెందిన సుజాత సైన్యంలో 8 యేళ్లు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి హోదాలో కొన్నాళ్లు పని చేశారు. ఉద్యోగ విరమణ కాలంలో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించారు. అందుకు వైద్య రంగమే తనకు సరైందని భావించారు. రెండుసార్లు నీట్ రాసి గతేడాది ఉత్తీర్ణత సాధించారు. పుదుచ్చేరి కారైకాల్‌లోని వినాయక మిషన్ వైద్య కళాశాలలో ఈ యేడాది జనవరిలో ఎంబిబిఎస్‌లో చేరారు. ఆమె తొలిరోజు తరగతి గదిలోకి అడుగు పెట్టగానే కొత్త ప్రొఫెసర్ వచ్చినట్లు భావించిన విద్యార్థులు లేచి నిలుచున్నారు. తానూ విద్యార్థినేనని ఆమె చెప్పినా వారు నమ్మలేదు. గుర్తింపు కార్డు చూపించడంతో ఆశ్చర్యపోయారు. ఆస్పత్రిలేని తన గ్రామంలో వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. సుజాత భర్త వినోద్‌యాదవ్(66) ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆమె కుమారుడు కూడా వైద్యుడు కావడం గమనార్హం.



# మణిపూర్‌లో డ్రోన్లతో నిఘా

**ఇంఫాల్, మే 7:** మణిపూర్‌లో ఎస్‌టి రిజర్వేషన్ల అంశంలో జరుగుతున్న ఘర్షణలపై నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఘర్షణలు తీవ్రంగా జరిగిన కేంద్రాల్లో ఒకటైన చురాచాంద్‌పూర్‌లో విధించిన కర్ఫ్యూను ఆదివారం మూడుగంటలపాటు సడలించారు. మణిపూర్‌లో తాజా పరిస్థితిపై రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడుతూ సైన్యం గగనతల నిఘా వ్యవస్థను పెంచింది. అందుకోసం ఇంఫాల్ లోయలో డ్రోన్లను, హెలికాప్టర్లను మోహరించాం అని వెల్లడించారు.

ఉదయం 7 గంటల నుంచి కర్ఫ్యూను ఎత్తేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యావసరాల కొనుగోలుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేశారు. ఈ సందర్భంగా సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇప్పటికే దాదాపు 10 వేలమంది సైనికులు, పారామిలిటరీ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలను మణిపూర్‌లో మోహరించారు. శనివారం సాయంత్రం కూడా 3 గంటల నుంచి 5 గంటల వరకు కర్ఫ్యూను సడలించారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత చురాచాంద్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తెలిపారు. మే 3 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అమలులోకి తెచ్చారు. ఘర్షణల వల్ల 13,000మంది ఊర్లు విడిచి సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ శిబిరాలకు తరలివెళ్లగా, 54మంది మరణించారు.



**హింసపై స్పందించిన మణిపూర్ ఉక్కు మహిళ జోక్యం చేసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి:** తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘర్షణలపై మణిపూర్ ఉక్కుమహిళగా పేరున్న ఇరోమ్ షర్మిల స్పందించారు. ప్రస్తుత సమస్యకు మూల కారణాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు షర్మిల విజ్ఞప్తి చేశారు.' మణిపూర్ తగులబడుతోంది. మా ప్రజల బాధలు చూసి నేను విషాదంలో మునిగాను. మైతీలు, గిరిజనులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..ఐక్యత ప్రదర్శించి హింసకు స్వస్తి పలకండి. మహిళలు తల్లి మనసుతో ఆలోచించి శాంతి నెలకొలిపేందుకు తమ శక్తిని వినియోగించాలి అని షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో తన కళ్ల ఎదుట జరిగిన ఓ హింసాత్మక ఘటనతో చలించిపోయిన షర్మిల 16 యేళ్లపాటు నిరాహార దీక్ష చేపట్టి రికార్డు సృష్టించారు. ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందారు. మణిపూర్‌లో సైనిక దళాల ప్రత్యేక చట్టం(ఎఎఫ్ఎస్‌పిఎ) రద్దును ఆమె డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆహారం తీసుకునేం దుకు ఆమె నిరాకరించడంతో ఇంఫాల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెను ఓ ప్రత్యేక గదిలో ఉంచి నాసోగాస్ట్రిక్ ఇన్‌ట్యూబేషన్ పద్ధతిలో ఆమెకు ముక్కు ద్వారా సెలైన్, ఇతర ఔషధాలను అందించారు. ఇరోమ్ షర్మిల 2000 నవంబర్ 5న చేపట్టిన నిరాహార దీక్షను 2016 ఆగస్టు 9న విరమించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2380, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు 4,49,69,630

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2380 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,69,630కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,10,738మంది కోలుకోగా 27,212మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,680 చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.76శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,67,342కి చేరగా, 80,16,930మంది వరకు కోలుకున్నారు. 1,48,536మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,135కి చేరింది. అందులో 68,21,448మంది కోలుకున్నారు. 71,871 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,190కి చేరింది. అందులో 40,46,159మంది కోలుకున్నారు. 40,351మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,09,751కి చేరింది. అందులో 35,70,251మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### 68.77 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 68.70 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి అన్నిదేశాల్లోను మొత్తం కలిపి 68.77కోట్లకుపైగా కేసులునమోదుకాగా 68.70 లక్షల మరణాలు సంభవించాయి. మరో 39,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 67365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.04లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుఒపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 15,666 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,804 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,303 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## దేశం సంక్షోభంలో ఉంటే షరీఫ్, భుట్టోలు విదేశపర్యటనలా?

### లాహోర్‌లో పిటిఐ ర్యాలీలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్



**లాహోర్, మే 7:** దేశం తీవ్రస్థాయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని షరీఫ్, విదేశాంగమంత్రి బిలావల్ భుట్టోలు విదేశప్రయాణాలేమిటని పాక్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ధ్వజమెత్తారు. నగరంలో జరిగిన పిటిఐ ర్యాలీలో ఇమ్రాన్‌మాట్లాడుతూ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానాలకు గురవుతోందని, ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తున్నందున బిలావల్‌ను అడుగుతున్నాం. మీరు పర్యటనలకు వెళ్లబోయేముందు దేశం డబ్బును ఖర్చుయపెడుతున్నా దీనినుంచి ప్రయోజనమా నష్టమా అన్న దానిపై ఎవరినైనా ప్రశ్నించండి అని ఇమ్రాన్ అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రధాని షరీఫ్‌యుకెలో కింగ్ ఛార్లెస్3 పట్టాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపుభుట్టో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు గోవాకు వచ్చారు. ఎస్‌సిఒ విదేశాంగమంత్రుల మండలి సమావేశాలో బిలావల్ మాట్లాడుతూ తమ దేశం ఉగ్రవాదానికి బలయిందని అన్నారు. వ్యక్తిగతంగా తాను సైతం బాధితుడినేనని తన తల్లి బేనజీర్ భుట్టో కూడా ముష్కరుల చేతుల్లో హతమయ్యారని తెలిపారు. అయితే ఉగ్రవాదాన్ని దౌత్యసంబంధాల్లో ఆయుధంగా వినియోగించకూడదంటూ పరోక్షంగా భారత్ ను దెప్పిపొడిచారు. ఈ సదస్సులో భారత విదేశాంగమంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పాక్‌పేరు ప్రస్తావించకుండానే ఆదేశంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తీవ్రవాదాన్ని ఏరూపంలో ఉన్న సమర్థించకూడదని సీమాంతర ఉగ్రవాదం పెనుముప్పు అని ఆయన అన్నారు.



అల్లూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

## అల్లూరి నేటి తరానికి స్ఫూర్తిదాయకం: సిఎం జగన్

**విజయవాడ,మే7, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ,ట్వీటరు వేదిక ఆయర అల్లూరి 99వ వర ్ధంతిని పురస్కరించుకుని నివాళిని అర్పించారు. తెలుగుజాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిఎం వైఎస్ జగన్ కొనియాడారు. ఈ మేరకు ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని శ్లాఘించారు.స్వాతంత్రం కోసం మృత్యువుకు ఎదురెళ్ళిన అల్లూరి తెలుగువారి తెగువకు ప్రతిబింబం అన్నారు.

ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూరి_్తదాయకం కావాలన్నారు.గతఏడాది ఆయన జయం తి సందర్భంగా అల్లూరి ఆయన కాంశ్య విగ్రహాన్ని భీమవరంలో ప్రధాని ఆవిష్కరించిన సంఘటన మరువలేని చారిత్రక పరిణామన్నారు, అల్లూరి త్యాగాలు యువతకు స్ఫూర్తి కావాలన్నారు.



అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందా, లేదా!?

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 7, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి అప్పులుచేసి వ్యవసాయం చేసిన రైతులు పంట చేతికందే తుదిదశలో అకాల వర్షాల కారణంగా దారుణంగా నష్టపోవటం బాధాకరమణి, ఆవేదనలోవున్న రైతులను వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆదుకుంటుందా లేదా అంటూ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం గ్రామంలో ఆదివారం పర్యటించిన రాజగోపాల్ వర్షాలతో రంగుమారిన ధాన్యంతోపాటు మిరప, మొక్క జొన్న, పంటలను మామిడి తోటలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతూ రైతులు కంటనీరు పెట్టుకున్నారు. కోలుకోలేని రీతిలో నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని రాజగోపాల్ విమర్శించారు. తక్షణమే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్‌చేశారు. అనంతరం అన్నవరం, షేర్‌మహ్మద్‌పేట గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాల గురించి వివరించారు. కార్యక్రమాల్లో రాష్ట్రగ్రీ వెన్స్ కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నైజీరియాలో చిక్కుకున్న శ్రీకాకుళం వాసులను తక్షణమే ఆదుకోవాలి

### కేంద్రానికి లేఖ రాసిన ఎంపి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, మే 7 ప్రభాతవార్త:** నైజీరియాలో చిక్కుకున్న ఆంధ్రులను తక్షణమే ఆదుకోవాలని శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పని కోసం విదేశాలకు వెళ్లి మోసపోవడం ఎక్కువగా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నైజీరియాలో శ్రీకాకుళానికి చెందిన వారు 23 మంది వున్నారని, వారు పని చేసే కంపెనీ 9 నెలలు నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో కనీసం తినడానికి కూడా లేక అవస్థలు పడుతున్నారని, ఇదే విషయాన్ని వీడియోలో వారు వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఆ వీడియోను సోషల్‌మీడియాలో చూసితక్షణమే స్పందించి కేంద్ర మంత్రిత్వశాఖకు అప్రమత్తమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు. బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి భరోసా కల్పించానని తెలిపారు. తమ స్వదేశాలకు కూడా పంపడానికి వెళ్లనివ్వకపోవడం వారి కుటుంబ సభ్యులను సైతం కలవరపెడుతుందని అన్నారు. నైజీరియా ప్రభుత్వంతో సంప్రదించి వారికి తక్షణమే సాయం అందేలా చూడాలని కేంద్రప్రభుత్వానికి లేఖ రాసారు. ఆంధ్రులు, నా శ్రీకాకుళం ప్రజలు ఇబ్బం దుల్లో వుంటే ఎలాం టి పరిస్థితుల్లోనైనా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. బాధితులను వారి స్వదేశాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.





ప్రపంచ నవ్వుల దినోత్సవంలో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

## జగ్గయ్యపేటలో స్విమ్మర్స్ ప్రపంచ నవ్వుల దినోత్సవం

**జగ్గయ్యపేట, మే 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని కె అగ్రహారం ఓంకారేశ్వరస్వామి వారి పాలేటి ఘాట్ వద్ద ఆదివారం జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ప్రపంచ నవ్వుల దినోత్సవం నిర్వహించారు. నవ్వు ఎంతటి ఆరోగ్యమో అలాగే శారీరక వ్యాయామంలో ఈత అత్యంత ప్రధానమైనదని డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి అన్నారు. ఈత శిక్షణ పొందటం ద్వారా బాలలు నీటి ప్రమాదాలకు దూరం అవ్వవచ్చునని, వేసవి సెలవుల్లో సుశిక్షితుల వద్ద ఈత నేర్చుకోవటం ద్వారా బాలల అకాల నీటి ప్రమాదాల రేటు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. జగ్గయ్యపేటలో బాలలతోపాటు మహిళలు ఎవరైనా ఉచితంగా ఈత నేర్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. అలాగే ఈత శిక్షణ పూర్తిచేసుకున్న బాలలతో మొక్కలు నాటించే కార్యక్రమం కూడా చేపట్టామని, బాల్యం నుండే పర్యావరణ పరిరక్షణపై బాలలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈనెల 27వ తేదీ నుండి ఢిల్లీలో జరుగనున్న జాతీయ ఈతల పోటీలకు స్విమ్మర్లు శిక్షణ, సాధన చేస్తున్నారన్నారు. మహిళలతో పాటు 20 మందికి తగ్గకుండా జాతీయ ఈతల పోటీల్లో పాల్గొనన్నారని తెలిపారు. కాగా కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనను విజయవంతం చేయండి

### పర్యాటక మంత్రి రోజా పిలుపు

**మచిలీపట్నం, మే 7, ప్రభాతువార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19, 22 తేదీల్లో కృష్ణాజిల్లాలో పర్యటిస్తారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. మచిలీపట్నంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఎమ్మెల్సీ తలశిల రఘురాం, కలెక్టర్ పి.రాజబాబు, ఎస్సీ జాషువా, డిఆర్వో ఆర్డీవో, పోర్టు అధికారులతో సమావేశమై మంత్రి రోజా మాట్లాడారు. అనంతరం ఆమె నేరుగా మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ స్థలం, హెలీ ప్యాడ్, పైలాన్‌లను పరిశీలించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో ఆయా కార్యక్రమ నిర్వాహణ నిమిత్తం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు యావత్ కృష్ణాజిల్లా ప్రజలు చిరకాల వాంఛను సిఎం జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 22న నెరవేర్చబోతున్నారని ఆమె తెలిపారు. పోర్టు పనులకు భూమి పూజ ఒక చారిత్రాత్మకమైన మదుర ఘట్టమని, మంత్రి రోజా అబివర్ణించారు. సుమారు రూ.5వేల కోట్లతో 17 ఎకరాల్లో మొదటి దశ పోర్టు నిర్మాణ పనులు ఆరోజు నుంచే మొదలు కాబోతున్నాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తండిపూటి కవిత థామస్ నోబుల్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలాం ‾దాదా, జిల్లా రెవిన్యూ అధికారి, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.డి.వో ఐ.కిషోర్, తహాశీల్దార్ సునీల్‌బాబు, పోర్టు ఎండి విద్యాశంకర్, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ హెడ్ తులసీదాస్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, కమిషనర్ చంద్రయ్య, పలువురు కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు రోజా, జోగి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు

# యుపిఐ మోసాల పట్ల జరభద్రం : ఎస్పీ మలికాగర్గ్



**ఒంగోలు క్రైమ్, మే 7, ప్రభాతవార్త:** మీ బ్యాంకు ఖాతాల సమాచారం క్రెడిట్/ డెబిట్ కార్డు నెంబరు, యూపీఐ పిన్; ఓటీపీ, సీవీవీ వంటి వివరాలు ఎవరితోను షేక్ చేయవద్దని, ఇతరులకు ఫోన్ ద్వారా డబ్బులు పంపాలంటే పిన్ తప్పనిసరి కాని మనం డబ్బులు స్వీకరించడానికి అవసరం లేదని, యుపీఐ పిన్ వివరాలు బ్యాంకులు లేదా మరే ఇతర ప్రభుత్వ సంస్థ మిమ్మల్ని ఎప్పటికి అడగరని, ఇలా అడిగితే అది మోసమని గ్రహించండి, ఫోన్‌పే, గూగుల్ పే, పేటియం మొదలైన యూపీఐ యాప్‌ల ద్వారా డిజిటల్ చెల్లింపుల సమయాల్లో జరిగే మోసాలు పట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ పేమెట్లు చేయుటకు యుపీఐ యూజర్ల సంఖ్య భారీగా పెరిగిందని, దాంతో సైబర్ మోసగాళ్లు వివిధ మార్గాల ద్వారా మీ డబ్బులు దోచుకుంటారని, కాబట్టి ప్రజలు యూపీఐ మోసాల పట్ల చాలా అవగాహన కలిగి ఉండటం వలన ఆ మోసాలకు గురి కాకుండా ఉండవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రజల ఫోన్ నుండి నగదు చెల్లింపులు చేసే సమయంలో ఏ మాత్రం జాగ్రత్తగా లేకపోయినా మీ అకౌంట్‌లో ఉన్న నగదు మోసగాళ్ల చేతుల్లోకి వెళ్ళిపోతుందని, యూపీఐ మోసాల్లో ఎక్కువగా పిన్ మోసాలు జరుగుతుంటాయని, నేరగాళ్లు పేటీఎం, గూగుల్ పే ఫోన్ పే, ఇతర యూపీఐల ద్వారా డబ్బుల కోసం అభ్యర్ధన పంపడం, కేవైసీ లేదా మీ ఖాతా అప్‌డేషన్ పేరుతో మీ యూపీఐ పిన్‌ను చెప్పమని అడుగుతారని, తద్వారా మీ బ్యాంకు అకౌంట్, ఆధార్, పాన్ నెంబరులతో సహా మొత్తం డేటాతో యూజర్ బ్యాంకు ఖాతా నుంచి నేరుగా నగదును కాజేస్తారని తెలిపారు. యూపీఐ మోసాలకు గురి కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలు నియమాలు ఏదైనా యూపీఐ యాప్ లేదా ఇతర పేమెంట్స్ యూప్స్ గూగుల్, ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని, గుర్తు తెలియనివారి నుంచి వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ, ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా గాని, గుర్తు తెలియని వారి నుంచి వచ్చే అప్లికేషన్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, యూపిఐ యాప్స్ డౌన్లోడ్/ఇన్‌స్టాల్ చేసుకునే సమయంలో ఏమైనా అనుమతులు కోరితే జాగ్రత్తగా ఉండాలని, మీ ఖాతాలో ఎలాంటి అనాథరైజ్డ్ చర్యలు జరగకుండా మీ ఈమెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోండి, అలాగే రెగ్యులర్‌గా మీ అకౌంట్‌ను చెక్ చేసుకోండి, యూపీఐ యాప్స్‌కు శక్తివంతమైన స్క్రీన్ లాక్‌ను ఏర్పాటు చేయడం మంచిది. మొబైల్ నెంబర్లను పాస్వర్డుగా ఉపయోగించకండి, ఎందుకంటే వాటిని సులభంగా హ్యాక్ చేసే అవకాశం ఉంది. మీరు ఎవరైనా వ్యాపారికి పేమెంట్ చేస్తున్నట్లయితే యూపీఐ ఐడీని స్కాన్ చేసే సమయంలో వ్యాపారిని ఒకటికి రెండు సార్లు నిర్ధారణ చేసుకోవడం చాలా ఉత్తమం. మీకు తెలిసిన వ్యక్తి నుంచి రిక్వెస్ట్ మనీ ఆప్షన్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలనే విజ్ఞప్తి వస్తే వ్యక్తిగతంగా వారికి ఒకసారి ఫోన్ చేసి నిర్ధారించుకోండి, తెలియని వారి నుంచి మనీ రిక్వెస్ట్ వస్తే స్పందించకండి, ప్రతి నెలకి ఒకసారి మీ పిన్ నెంబరులను మార్చుకోవడం మంచిది. ఒక వేళ మీ పిన్ బహిర్గతమైందని మీకు అనుమానం వస్తే, వెంటనే దాన్ని మార్చుకోవడం మంచిది. ఆధార్ బయెమెట్రిక్‌ను యుఐడీ ఏఐ లేదా ఎం ఆధార్ మొబైల్ అప్లికేషన్ ద్వారా లాగ్ చేసుకోవడం మంచిది. ఆయా యూపీఐ పేమెంట్స్ యాప్స్ భారీగా ఆఫర్లను ఇస్తున్నాయని చెప్పి ఒకటి, రెండు కంటే ఎక్కువ యూపిఐ యాప్స్ వాడటం మంచిది కాదు. యూపీఐ యాప్స్‌ను ఎప్పటికప్పుడు తాజా వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేయడంతో మీ యూపీఐ ఖాతాలను సురక్షితంగా ఉండొచ్చు. మీ కాంటాక్ట్, యూపీఐ సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్‌లో ఎప్పుడు పోస్ట్ చేయవద్దని, మోసగాళ్లు మీ పోస్టులను చూసి మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉంటుందన్నారు. మీ ఫోన్‌ను ఎక్కడైనా పోగొట్టుకుంటే సిమ్ కార్డును బ్లాక్ చేయించి, ఫోన్లో మీరు లాగిన్ అయిన అకౌంట్ల నుంచి వెబ్‌లో లాగ్ ఔట్ అవ్వండి, మీకు తెలియకుండా ట్రాన్సాక్షన్ జరిగినట్లు తెలిస్తే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి. ప్రజలు యూపీఐ మోసానికి గురయినప్పుడు ఆ లావాదేవీ యొక్క స్క్రీన్ షాట్ తీసి ఉంచాలని, దాన్ని బ్యాంకు అధికారులకు లేదా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నెంబరు 1930కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సైబర్‌క్రైమ్. జీఓవీ. ఇన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు.



# సొంతగడ్డపై చేతులెత్తేసిన రాజస్థాన్ రాయల్స్

# నాలుగు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం

**జైపూర్:** సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది ఆరెంజ్ ఆర్మీ హోరాహోరీగా జరిగిన పోరులో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. చివరి ఓవర్‌లో హైడ్రామాకు దారితీసింది. చివరి బంతికి ఐదు పరుగులు అవసరమైన సమయంలో సందీప్ నోబాల్‌వేసాడు. ఆబంతికి సమద్ ఔట్ అయ్యాడు. అయితే నోబాల్‌ఖకావడంతో నాలుగుపరుగులు విజయానికి అవసరం వచ్చింది. ఆ బాల్‌ఫ్రీహిట్ అవడంతో సమద్ సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని తెచ్చాడు. 2015 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోక ఇదిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 217 పరుగులుచేసింది. దీనితో నాలుగు వికెట్ల తేడాతో హైదరాబాద్ విజయం సాధించింది.హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్‌శర్మ 34 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 55 పరుగులుచేసాడు. రాహుల్‌త్రిపాఠి 29 బంతుల్లో రెండుఫోర్లు మూడు సిక్స్‌లతో 47 పరుగులు చేసాడు. అన్మోల్‌ప్రీత్ 25 బంతుల్లో నాలుగుఫోర్లు ఒక సిక్స్‌తో 33 పరుగులుచేసాడు. గ్లెన్‌ఫిలిప్స్‌ఐ ఏడు బంతుల్లో 25పరుగులు, ఒకఫోర్ మూడు సిక్స్‌లు కూడా బాదాడు. హెన్రిచ్‌క్లాసెన్ 12 బంతుల్లో రెండుఫోర్లు రెండుసిక్స్‌లతో 26 పరుగులుచేసి రాణించారు.చివరిలో ఏడు బంతుల్లో 17 పరుగులుచేసి హైదరాబాద్‌కు సమద్ విజయం తెచ్చాడు. రాజస్థాన్ బౌలర్లలో చాహల్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా కుల్దీప్‌యాదవ్ రవిచంద్రన్ అశ్విన్ చెరోవికెట్ తీసారు. భారీ టార్గెట్‌తో వచ్చిన సన్‌రైజర్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. యువ ఓపెనర్లు అన్మోల్‌ప్రీత్, అభిషేక్‌శర్మలు మంచి స్టార్ట్ ఇచ్చారు. ఈ యంగ్ ఓపెనర్లు వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. అయితే ఈ జోడీకి చాహల్‌బ్రేకులు వేసాడు. 25 బంతుల్లో 33 పరుగులుచేసిన అన్మోల్‌ప్రీత్‌సింగ్‌చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 51 పరుగుల వద్ద తొలివికెట్‌నష్టపోయింది ఆరెంజ్ ఆర్మీ అయితే మొదటి వికెట్ చేజారినా తర్వాతకూడా మంచి భాగస్వామ్యం ఆరెంజ్ ఆర్మీకి లభించింది. మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ, రాహుల్ త్రిపాఠితో కలిసి స్కోరుబోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ ఇద్దరు వీలుచిక్కినపుడల్లా సిక్సర్లు ఫోర్లతో రెచ్చిపోయారు. ఈ క్రమంలో అభిషేక్ తన అర్ధసెంచరీ పూర్తిచేసాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత అభిషేక్‌శర్మ ను అశ్విన్ పెవిలతియన్ పట్టించాడు. అశ్విన్ బౌలింగ్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్‌క్రీజును వీడాడు. 34 బంతుల్లో ఈ యువబ్యాటర్ 55 పరుగులుచేసాడు. తర్వాత వచ్చిన హెన్రిచ్‌క్లాసెన్ వచ్చీరావడంతోనే మెరుపులు మెరిపించాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లతోస్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. అయితే ఈమెరుపులకు చాహల్ అడ్డుకట్టవేసాడు. 12 బంతుల్లో 26 పరుగులుచేసిన క్లాసెన్ చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 157 పరుగులవద్ద మూడో వికెట్‌పడింది. ఇక అప్పటికే జోరుమీదున్న రాహుల్‌త్రిపాఠిని కూడా చాహల్ క్రీజునుంచి బయటికి పంపించాడు.త్రిపాఠి 29 బంతుల్లో 47 పరుగులుచేసి బౌండరీమాద జైస్వాల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్‌ఖ అయ్యాడు. ఇక అదే ఓవర్‌లో మార్క్రమ్‌ని కూడా ఔట్‌చేసి ఆరెంజ్ ఆర్మీకి భారీ షాకిచ్చాడు చాహల్. దీనితో 174 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. చాహల్ 18వ ఓవర్‌లోకేవలం మూడుపరుగులిచ్చి రెండువికెట్లు తీసాడు. దీనితో హైదరాబాద్ చివరి రెండు ఓవర్లలో 41పరుగులుచేయాల్సి వచ్చింది. 19వ ఓవర్‌లో గ్లెన్‌ఫిలిప్స్ రెచ్చిపోయాడు. కుల్దీప్ వేసిన ఆ ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతోపాటు ఓ ఫోర్ బాదాడు. మొదటి నాలుగు బొంతుల్లో 22పరుగులుచేసిన ఫిలిప్ ఐదో బంతి భారీ షాట్ ఆడబోయి క్యాచౌట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో 17పరుగులు అవసరం వచ్చాయి. ఆ ఓవర్ సందీప్ వేస్తే మొదటి నాలుగు బంతుల్లో 11పరుగులు చేసాడు సమద్. చివరి రెండు బంతులకు ఆరుపరుగులు అవసరం అయ్యాయి.ఐదో బంతికి సింగిల్‌మాత్రమే సందీప్ వదిలాడు. చివరిబంతికి సందీప్‌నోబాల్‌వే సాడు. చివరి బంతికి నాలుగు పరుగులు అవసరం అయ్యాయి. ఆ బాల్‌ఫ్రీహిట్ ఇవ్వడంతో సమద్‌సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు సొంతగడ్డపై రాజస్థాన్ రెచ్చిపోయింది. జట్టు టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో హైదరాబాద్ ముందు భారీ టార్గెట్‌ను సెట్‌చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయానికి తగున్యాయం చేసారు.

రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 214 పరుగులుచేసింది. ఆ జట్టు బ్యాటర్లలో జోస్‌బట్లర్ 59 బంతుల్లో 95 పరుగులుచేసాడు.పదిఫోర్లు, నాలుగుసిక్సరు ్లకూడా లాగేసి అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అయితే ఐదు పరుగులతేడాతో సెంచరీ మిస్ అయ్యాడు గత నాలుగు మ్యాచ్‌ల్లో బట్లర్ విఫలమైన సంగతి తెలిసిందే.సంజూశాంసన్ 38 బంతుల్లో 66పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు, ఐదు సిక్స్‌లు కొట్టాడు. యశస్వి జైస్వాల్18 బంతుల్లో 35పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతోరాణించాడు. రాజస్థాన్ బ్యాటింగ్‌ముందు ఆరెంజ్‌ఆర్మీ బౌలర్లు తేలిపోయారు. మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్‌లు చెరొక వికెట్‌తీసారు.

# విద్యుత్ బకాయిల ఫైల్స్ సమర్పించండి

### వాటిని పరిశీలించన తదుపరే పిటీషన్‌పై విచారణ

### కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖకు తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్మును ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించి నందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్‌చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సం స్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థలు, రాష్ట్రప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

## మరోసారి తెలంగాణకు ప్రధాని మోడీ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సత్తా చాటాలని భావిస్తున్న బిజెపి రాష్ట్రంలో వరుస పర్యటనలు, కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. కర్ణాటక ఎన్నికల్లో బిజీబిజీగా ఉన్న ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితర కీలక నేతలు ఇక తెలంగాణపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ మళ్లీ తెలంగాణకు రాబోతున్నారని బిజెపి శ్రేణుల్లో సన్నాహాలు మొదలయ్యాయి. వరంగల్‌లో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారంతో కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండగా... మరుసటి రోజు తెలంగాణకు రాబోతున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక ఎన్నికల కోడ్ సమస్య లేకుండా జహీరాబాద్,నారాయణపేట లేదా మరెక్కడైనా సభ నిర్వహించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు అనేక వ్యూహాలు రచిస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కొనసా గించడంతో పాటు కేంద్ర మంత్రులు,ముఖ్యనేతల పర్యటనల ద్వారా పార్టీ కేడర్‌లో ఉత్సా హం నింపాలని భావిస్తున్నారు. కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి వివిధ రంగాల్లో మంజూరైన నిధులు,ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని నిర్ణయించారు.


## ఆర్ఎస్ఎస్ వ్యక్తికి సోనియా ప్రచారం చేస్తారా

### ఇదేనా మీ సెక్యులరిజం:

### సోనియాగాంధీపై ఒవైసి విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** మాజీ సిఎం,బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగదీశ్ షెట్టర్ తరఫున ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రచారం చేయడంపై ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదేనా సెక్యులరిజం అంటూ ప్రశ్నించారు. హుబ్బలిలో జరిగిన ఓ ర్యాలీలో ఒవైసీ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు చెందిన వ్యక్తికి సోనియాగాంధీ ప్రచారం చేస్తారని తాము ఊహించలేదని అన్నారు. జగదీశ్ షెట్టర్ ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఇదేనా మీ సెక్యులరిజం? మోడీని ఇలాగే ఎదుర్కోవాలా? అని మండిపడ్డారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ సైద్ధాంతిక పోరాటంలో ఓడిపోయినందని, బిజెపికి బీ టీమ్ అంటూ ఆ పార్టీకి చెందిన జోకర్లు,సేవకులు,బానిసలు తమను నిందిస్తున్నారని ఒవైసి ధ్వజమెత్తారు. బిజెపి టికెట్ నిరాకరించడంతో మాజీ సిఎం జగదీశ్ షెట్టర్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం హుబ్బలి నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన తరఫున సోనియాగాంధీ శనివారం ప్రచారం చేశారు. ఈ సీటును కాంగ్రెస్, బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నాయి.

# రైతన్నల బాగే జగనన్న తపన



నరసాపురం ప్రభాతవార్త : అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు అన్నారు. ఆదివారం నరసాపురం మండలం చిట్టవటం గ్రామంలో 21.90 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం,15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం, వివిధ ప్రదేశాల్లో 5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రహదార్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3 లక్షల రూపాయలు మండల పరిషత్ నిధులతో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్మించనున్న వంట షెడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను దళారులు, మిల్లర్ల మోసాలకు గురికాకుండా రైతు భరోసా కేంద్రం అనే వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మన ప్రభు త్వంలో ఆర్ బి కె లు ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడంతో పాటు సలహాలు, సూచనలు అందించడం జరుగు తుందన్నారు. మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ధాన్యం మద్దతు ధరతో పాటు గోనె సంచులు,లేబర్,రవాణా చార్జీలను రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది అన్నారు.మన ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఆర్ బి కే లలో ధాన్యం కొనుగోలు



కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హాయాం లో రైతులు ఎవరూ మద్దతు ధరకు తమ ధాన్యం అమ్ముకోలేదని ఆయన అన్నారు. దళారులు ప్రమేయం లేకుండా ఆన్లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



9 వ పేజీలో

## పొన్నపల్లి గట్టుకు 27 కోట్లు

## భక్తులతో పోటెత్తిన శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయం

నిడదవోలు మే 7 ప్రభాతవార్త : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఆలయమునందు దేవస్థానం వారిచే వంద లీటర్ల పెరుగుతూ మజ్జిగ చలివేంద్రం నిర్వహించి భక్తులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం ఆదాయం దర్శనం : 29,560/-. అన్నదానంవిరాళం : 1,246/- ప్రసాదం అమ్మకం ద్వారా : 24,950/ - ఇతరటికెట్స్: 69,658/- మొత్తము. : 1,25,414/- రూపాయలు ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలమండలి సభ్యులు



అయినీడి వెంకట కృష్ణ రేలంగి మారుతి శివ భాస్కర రావు, ఊర్ల వీర వెంకట లక్ష్మి, ప్రధాన అర్చకులు ఎస్.వి కె. ఎ.శర్మ పర్యవేక్షించారు.

## నరసాపురం భద్రతకు ముదునూరి చర్యలు

నరసాపురం. ప్రభాతవార్త : శాశ్వత పరిష్కారంతో తీరనున్న ఏటుగట్టు సమస్య , తీర ప్రాంత ప్రజల ధైర్యంగా సంతోషంగా తమ జీవనం కొనసాగించు కోవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు అన్నారు. ఆదివారం నరసాపురం పురపాలక సంఘం పరిధి 4 వ వార్డులో సుమారు 27 కోట్ల రూపాయలతో వరద తాకిడికి కోతకు గురై న ఏటిగట్టు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసన సభ్యులు ముదునూరి. ప్రసాదరాజు భూమి పూజ చేసి లాంఛనంగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వరద ప్రభావానికి ఏటిగట్టు కోతకు గురైందని, తీర ప్రాంతం ప్రజలు భయాందోళన చెందుతూ జీవనం సాగిస్తూరన్నారు. ఈ సమస్యలు తాత్కాలిక పరిష్కారం కోసం 56 లక్షల రూపాయలు నిధులతో 400 మీటర్లు కరకట్ట నిర్మించుకున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సుమారు రూ 27 కోట్లు నిధులతో ఏటిగట్టున గోడ నిర్మించి భవిషత్తు రోజులలో వరదలు వచ్చినా ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు లేకుండా, ధైర్యంగా ఉండి తమ కార్యకలా పాలలు యధాస్థితిగా





కోన సాగించేందుకు ఏటుగట్టు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఉన్న స్లూయిస్ లు మరమ్మతుల పనులకు 8 కోట్ల 25 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. రానున్న జూన్, జూలై నెలల్లో వరదలు వస్తే పనులకు ఆటంకం కలుగుతుందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నా మని ,అలాగే అధికారులకు స్వష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బర్రి. శ్రీ వెంకటరమణ, బర్రె శంకరం జడ్పీ బొక్క రాధాకృష్ణ మొగల్తూరు జడ్పీ తిరుమణి బాపూజీ, పోలిశెట్టి గోపీనాథ్, మల్లాడి బుజ్జి పప్పుల రామారావు కౌన్సిలర్సు వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పండించే రైతుకు కష్టాలే



భీమవరం టౌన్ మే 7 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు అనుసరిస్తున్న తీరు పంటలు పండిస్తున్న కౌలురైతులు, పేదరైతులకు ముందునుయ్యి వెనక గొయ్యి చందంగా వుందని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలపై పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలంలోని పెనుమదం, పైడావ, గుమ్ములూరు, రావిపాడు,వద్దిపర్రు,కాంబొట్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్రక్క వాతావరణం మార్పులతో రైతులు నష్టపోతుంటే ఇంకో ప్రక్క మిల్లర్లు తడిసిన ధాన్యాన్ని తేమశాతం పేరుతోను, ఆరిన ధాన్యాన్ని ముక్కశాతం పేరుతోను దోచుకుంటున్నరన్నారు. ఎదేచ్ఛగా దోపిడి జరుగుతున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పట్టడం లేదని విమర్శించారు. పంట కోతకొస్తే చేతికి డబ్బులు వస్తాయనుకునే రైతులు. ఆరుగాల కష్టం అమ్ముకోవాలంటే ముందుగా వేలాది రూపాయలు మిల్లర్లకు బ్రోకర్లకు కట్టవలసిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమశాతం, నూకశాతం పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి పంటలు పండిస్తున్న కౌలురైతులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలురైతులు గుడాల పెద్దిరాజు, బాలం లక్ష్మీనారాయణ, గుడాల అర్జనరావు, తొత్తరమూడి సత్యవతి, బొక్కా అనసూయ, గుడాల వెంకటేశ్వరావు, అప్పారి వీరాంజనేయులు గుడాల వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులర్పించిన అప్ల్యాండ్ క్షత్రియ సేవా సమితి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం భారతీయుల హృదయాల్లో నిలిచి ఉందని పలువురు ప్రముఖులు అన్నారు. ఆదివారం స్థానిక అప్ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతిని నిర్వహించారు. క్షత్రియ సేవా సమితి కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటానికి గౌరవాధ్యక్షుడు పేరిచర్ల జగపతిరాజు, అధ్యక్షుడు గోరింట విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి నంబూరి రామచంద్రరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీతారామరాజు పార్కులోని అల్లూరి విగ్రహానికి, పట్టణంలోని అశ్వారావుపేట రోడ్డులో, ఏలూరు రోడ్డులోని సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఎం.సత్యనారాయణరాజు, జి.రాయపరాజు, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మా పంట మునిగింది... పరిహారం చెల్లించండి అంటూ జంగారెడ్డిగూడెం మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పేరంపేట,న పంగిడిగూడెం గ్రామాల్లో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణతో కలిసి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతులు పంది రామప్రసాద్, పడాల చిననాగేశ్వరరావు, పాక వీరరాఘవులు మాట్లాడుతూ కష్టపడి పండించిన మొక్కజొన్న చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు. దాసరి శేషు, సాయిల సత్యనారాయణన మాట్లాడుతూ పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని, మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.




## గ్రామ సచివాలయాల తనిఖీ - స్పెషల్ కమిషనర్ కన్నబాబు

నర్సాపురం రూరల్ ప్రభాతవార్త : గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ కమిషనరు, పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కె.కన్నబాబు... ఆదివారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామ సచివాలయంలో మండల పరిషత్, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చురుకుగా కొనసాగాలని,ఎక్కడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో, గోనే సంచులు అందించడంలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకునే బాధ్యత అధికారులదేనని ఆయన అన్నారు. రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వంలో వస్తున్న నూతన విధానాలను రైతులకు అర్థమయ్యేలా వివరించి వారికి ఉన్న అపోహలను తొలగించాలని కె.కన్న బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యన్ వి యస్ ప్రసాద్ యాదవ్, తహసిల్దార్ యమ్ ఫాజిల్, వ్యవసాయ శాఖ ఏడి ఇదా అనిల్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మిల్లులకు పిలవద్దు

### డ్రైయర్ ఉన్న మిల్లులకే ధాన్యం తరలింపు - మంత్రి కారుమూరి



తాడేపల్లిగూడెం,అత్తిలి, ప్రభాత వార్త వార్త : కోసిన ధాన్యం కోసినట్లు మిల్లులకు తరలించేవిధంగా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియో గదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి.వెంకట నాగేశ్వరరావు అన్నారు..ఆదివారం తాడేపల్లిగుడెం ,అత్తిలి భీమవరం మండలాల లోని పలుగ్రామాలలో మంత్రి పర్యటించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు వద్ద ఉన్న ధాన్యం మిల్లులకు వెంటనే తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు అకాల వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, కోసిన ధాన్యం కోసినట్లు మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గోనె సంచులు మన అవసరం మేరకు అందుబాటులోకి వచ్చాయని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వెంటనే తరలించే విధంగా చర్యలు తీసు కున్నామని ఆయన తెలిపారు. ధాన్యం మిల్లిలో దింపుకోడానికి ఏ రైతైనా ఇబ్బంది పెడితే తక్షణమే తనకు ఫోన్ చేయాలని మంత్రి అన్నారు. ఇప్పటికే జిల్లాలో తొమ్మిది రైస్ మిల్లులను సీజ్ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రైతుల నుండి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులకు మిల్లర్ల వద్దకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు రైస్ మిల్లర్లకు సంబంధం లేదనే విషం తెలియక, ఇంకా రైతులు అపోహ పడుతున్నారని అన్నారు. రైతులు ఆర్ బి కే లో ధాన్యం అప్పగించి రసీదు పొందే వరకే రైతు బాధ్యత అని, తర్వాత మిల్లర్లు పిలిచినా వెళ్లవలసిన అవసరం లేదన్నారు. కొంతమంది మిల్లర్లు రైతులకు ఫోన్ చేసి నూక అవుతుంది మిల్లుకు రావాలని పిలుస్తున్నారనే ఫిర్యాదు వస్తే అట్టి మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు . కృష్ణాజిల్లాలో, ఏలూరు జిల్లాలో ఉన్న బాయిల్డ్ రైస్ మిల్లులకు, డ్రైయర్ లు ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు .అకాల వర్షంతో రైతుల వద్ద ఉన్న ధాన్యం ఒక్క గింజ కూడా మిగలకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దళారీలు లేకుండా ప్రతి రైతును ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రూ 1530 రూపాయలు రైతుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన



అన్నారు . రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా మన ముఖ్యమంత్రి తీసుకున్న చర్య ముఖ్యమైనదని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మంత్రి కారుమూరి.వెంకట నాగేశ్వరావు అన్నారు. ప్రతిపక్ష పార్టీలు రైతుల పట్ల మెసలి కన్నీరు కారుస్తున్నారని వారు అధికారంలో ఉండగా రైతులను పట్టించుకోలేదని వారి అధికారంలో ఉండగా చెల్లించాల్సిన బకాయిలు కూడా ఎగ్గొట్టారని , ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించడం జరిగిందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మార్కెట్ కమిటీ చైర్మన్ బుద్ధరాతి ప్రసాద్ , తాడేపల్లిగూడెం వ్యవసాయ శాఖ ఏ డి మురళీకృష్ణ, తాసిల్దార్లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, రైతులు, తదితరులు

## పంటల నష్టాలతో ఇదేంకర్మ రైతులకి

### - తోట సీతారామలక్ష్మి.

భీమవరం మే 7 ప్రభాతవార్త :భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం మండలం వెంప గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు రేవు వెంకన్న అధ్యక్షతన వెంప గ్రామపార్టీ గౌరవ అధ్యక్షుడు కలిదిండి రామచంద్రరాజు ఆధ్వర్యంలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో భారీ ర్యాలీతో స్థానికుల వద్దకు టిడిపి నాయకులు వెళ్లి సమస్యలను వారి సమస్యలను నమోదు చేసిన అనంతరం రచ్చబండ సమావేశం జరిపారు.ఈసందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లందున రైతులు ఆర్థికంగాకుదేలై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అసమర్థ ముఖ్యమంత్రి జగన్ ను గద్దెదించవలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని



అంటూతున్ననందున రాన్నున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పనున్నరాని తెలిపారు.ఈకార్యక్రమంలో నియజకవర్గ పరిశీలకులు దాసరి ఆంజనేయులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మమిడిసెట్టి ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ గ్రామ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ బొడ్డు మోహన్ చెల్లబొయిన సుబ్బారావు గంట త్రిమూర్తులు కడలి వాసు మాజీ సర్పంచ్ కడలి రామకృష్ణ పి.నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## భగవతరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి పితాని



పెనుమంట్ర, మే-07, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడిలో మాజీ సొసైటీ చైర్మన్ జక్కం భగవతరావు కుటుంబ సభ్యులను మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీల వ్యవస్థాపకులు జవ్వాది కుటుంబసభ్యులతో, పెనుగొండ మాజీ ఎమ్మెల్యే కూనపరెడ్డి వీర రాఘవేంద్రరావు (చినబాబు)తో కలసి మూడు దశాబ్దాల పాటు మునమర్రు సొసైటీ అధ్యక్షులుగా, రాజకీయ రంగంలో తనదైన ప్రత్యేకత చూపిన అభివృద్ధి కారకుడైన జక్కం భగవతరావు ఆకస్మికంగా కన్నుమూసిన తరుణంలో నెగ్గిపూడిలో జక్కం చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుమారులు పెద్దబాబులు, చిన్నబాబులు, అల్లుడు కీర్తి త్రిమూర్తులు కుమారులు చైతన్య కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పితాని వెంట పార్టీ నాయకులు కడలి వెంకటేశ్వరరావు(ఓయన్జీసి), బొక్కా నాగేశ్వరరావు, షేక్ గౌస్, మండల టిడిపి అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి(బుల్లా), కట్ట బాలాజీ వనకుమార్(టారి), రుద్రరాజు రవిరాజు, వెంకటరమణ, నియోజవర్గ బీసీ నాయకులు కడలి సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## విద్యార్థి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విజయభేరి



పెనుమంట్ర, మే-07, ప్రభాతవార్త: మండలంలోని వెలగలేరు విద్యార్థి ఇంగ్లీష్ మీడియం పాఠశాల(లీడ్ క్యాంపస్) విద్యార్థులు పది ఫలితాలలో విజయభేరీ మోగించారు. పెనుమంట్ర మండలం లోను మరియు టోన్ లో ప్రథమస్థానం సాధించిన ఐ ఆశ్రిత 578/600 స్కూల్ మరియు టౌన్ ద్వితీయ స్థానం సాధించింది. జిఏ లహరి 561/600 సాధించారు. వీరిని విద్యార్థిస్కూల్ యాజమాన్యం శ్రీ పడాల వెంకటరెడ్డి, శ్రీమతి సుధారాణి ప్రథమ బహుమతిగా రూ. 10,000/-, ఆశ్రితకు ద్వితీయ బహుమతిగా రూ. 5000/- అందించి హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



పెనుమంట్ర, మే-07, ప్రభాతవార్త: మండల ప్రత్యేక అధికారి, మండల అధికారులు సమన్వ యంతో పనిచేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ,రైతులకు బరోసా నివ్వాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆదే శించారు. ఆదివారం పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేశారు. రిజిస్టర్లు, తేమ శాతం చూసే యంత్రాన్ని, స్టాకును తది తర వాటిని జిల్లా కలెక్టరు నిశితంగా పరిశీలించారు. ఈ ఆర్ బి కె లో ఇంతవరకూ ఎంతమంది రైతులు వచ్చారు , ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అధికారులను జిల్లా కలెక్టరు అడగగా ,150 మంది రైతులు వచ్చారని ,1032 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామని ,130 మంది రైతులు సుమారు 260 ఏకరాలు వరి కోతలు కోయ్యవలసి ఉందని జిల్లా కలెక్టరుకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఏవ్వరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టరు అన్నారు. రైతులు రైస్ మిల్లులు దగ్గరకు వెళ్ళుట గాని వారిని సంప్రదించుటం గాని చేయనవసరం లేదని ఆమె అన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద వి ఆర్ వో , వీఏఏ, పంచాయతీ కార్య దర్శి, సీనియర్ ఇన్స్పెక్టర్, సహకార శాఖ సిబ్బంది , ఇతర అధికారులను నియమించడం జరిగిందని కలెక్టరు తెలిపారు. రైతులు అవసరమైన గోనే సంచులు, హమాలీలు , వాహనాలను రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రైతులకు సకాలంలో డబ్బులు బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒకసారి ట్రక్ షీట్ జనరేట్ అయిన తర్వాత రైతులు ఏవ్వరూ రైస్ మిల్లులకు వెళ్ళవ లసిన అవసరం లేదని సదరు విషయం సంబంధిత అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 8121676653 కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియ జేసినట్లయితే తక్షణమే పరిష్క రించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసు కుందని అందుకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది కలసి భాధ్యతగా పనిచేయాలని కలెక్టరు సూచించారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో కూడా ధాన్యం కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఆఫ్ లైన్ లో కొన్న ధాన్యాన్ని సాయంత్రం కల్లా ఆన్లైన్ చేయాలన్నారు. ఏక్కడ రోడ్లపక్కల ధాన్యం ఉండకుండగా ఎప్పటి కప్పుడు ధాన్యం కొనుగోలు చేసి తరలించాలని జిల్లా కలెక్టరు అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లర్లను ఎవర్ని ఉపేక్షించేది లేదని అన్నారు. అటువంటి రైస్ మిల్లులను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని కలెక్టరు అన్నారు. జిల్లా కలెక్టరు వెంట ప్రత్యేక అధికారి జిల్లా ఆర్ డ బ్ల్యూ యస్ అధికారి రామస్వామి, తహశీల్దారు డి.అశోక్ వర్మ, యం పి డి వో వి.పూర్ణ బాబ్జీ, వ్యవసాయ శాఖ అధికారిని ఏ. జ్యోషులా , రైతులు, రెవిన్యూ,ఆర్ బి కె సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం అల్లూరి



గోపాలపురం మే 07, (ప్రభాతవార్త): విదేశీ దాస్య శృంకలాల నుంచి భారతదేశాన్ని విడిపించడానికి విప్లవాన్ని ఆయుధంగా చేసుకున్న విప్లవయోధుడు అల్లూరి సీతరామరాజు అని న్యూడెమోక్రసీ జిల్లా నాయకురు పోరండ్ల శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి జయంతిని గోపాలపురం మండలంలోని దొండపూడిలో నిర్వహించారు. స్థానిక పంచాయితీ కార్యాలయం వద్దనున్న అల్లూరి నిలువెత్తు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మేడిశెట్టి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోరండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో సాయుధ పోరు మార్గాన్ని ఎన్నుకొని ఆయుధాన్ని ధరించి ఆదివాసులతో సైన్యాన్ని నిర్మాణం చేసి గేరిల్లా పోరుతో బ్రిటిష్ సైన్యానికి అల్లూరి ముచ్చేమటలు పట్టించారన్నారు. అల్లూరి తలకు వెలకట్టిన వేరువక మెరుపుదాడులను చేస్తూ బ్రిటిష్ పాలకులకు సవాల్ విరిసారని అన్నారు. గుండెల్లో తుపాకీ గుండ్లు దిగినా వందేమాతరం అంటూ నినధించిన గొప్ప దేశ భక్తులు సీతారామరాజు అని అన్నారు. బ్రిటిష్ సైన్యానికి ఎదురేగి చిన్న వయస్సులోనే అసువులు బాసిన అల్లూరి అడుగుజాడల్లో నేటియువత నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకుడు ముక్కారెడ్డి, కుర్సం లత, గ్రామ నాయకులు సుబ్బారావ్, నరసింహదాసు తదితరులు పాల్గొని అల్లూరికి నివాళులు అర్పించారు.

### హనుమాన్ జయంతి సందర్భంగా కరపత్రాలు పంపిణీ



జీలుగుమిల్లి, మే-7, ప్రభాతవార్త: ఈనెల 14వ తేదీ హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా దర్భగూడెం గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర ప్రచారంలో భాగంగా ఆదివారం కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ నేత వేదుల జనార్ధంగా తెలిపారు. ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ మద్ది ఆలయం నుండి ప్రారంభమయ్యే జంగారెడ్డిగూడెం హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీతో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విహెచ్పి కార్యదర్శి కెవిఆర్ సత్యనారాయణ (రాము ) సహకార్యదర్శి కొనకల్ల వెంకటేశ్వరరావు, కంచర్ల పాండురంగారావు(పాండు ), పి. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.వేదుల జనార్ధన రావు.

## యండగండి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ పదిలో ప్రభంజనం



ఉండి .మే7. ప్రభాతవార్త : మండల పరిధిలోని యండగండి గ్రామంలో ఉన్న చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులుపదో తరగతి ఉత్తీర్ణతలో ప్రభంజనం సృష్టించారు .పదో తరగతి పరీక్షకు స్కూల్ నుండి 54 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో రికార్డు సృష్టించారు .పోతిరెడ్డి వెంకట సత్య శిరీష మండల స్థాయిలో 580 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ శ్రేణిలో నిలిచింది .చైతన్య స్కూల్ విద్యార్థులు 54 మందికి 53 మంది ప్రథమ శ్రేణీలో ఉత్తీర్ణత సాధించగా మరొక విద్యార్థి ద్వితీయ శ్రేణీలోఉత్తీర్ణత సాధించింది .చైతన్య స్కూలు క్రమశిక్షణలో, ఉత్తీర్ణత శాతం సాధించుటలో తనకు తానే సాటిఅని నిరూపించుకుంది .చైతన్య స్కూల్ విద్యలో రారాజుగా ,ఇతర స్కూలుకు ఆదర్శంగా నిలుస్తుంది అనటంలో ఎటువంటి అతిశక్తి లేదు .ఆదర్శవంతమైన స్కూల్ డైరెక్టర్, ఆదర్శవంతమైన ఉపాధ్యాయులు చైతన్య స్కూల్ కి సొంతం అని మరోసారి పది ఉత్తీర్ణత శాతంతో నిరూపించుకుంది .విద్యుత్ తో పాటు మంచి క్రమశిక్షణ ,భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ,ఆచార వ్యవహారాలు ,యోగ ,ఆటపాటలు ,సాంస్కృతిక కార్యక్రమాలు ,నాటికలు, సంగీత విభవరీలు ,కరాటే ,వంటి కార్యక్రమాలు నిర్వహించుటలోనూ ,పెద్దలను ఎలా గౌరవించాలి పెద్దల పట్ల ఎలా ప్రవర్తించాలి వంటి ప్రవర్తన నియమాలను నేర్పించడంలో చైతన్య స్కూల్ తనకు తానే సాటిగా ముందుకు సాగుతుందనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదని పది ఉత్తీర్ణతతో నిరూపించింది .ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ నడుంపల్లి రామకృష్ణంరాజు మాట్లాడుతూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించితమ స్కూలు విద్యార్థులు రికార్డు సృష్టించారని కొనియాడారు.తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్కూల్ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారని వెల్లడించారు .తమ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఉందని పేర్కొన్నారు .కష్టేఫలి అనే సందంగా తమ ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని సబ్జెక్టులను సవివరంగా కూలంకషంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడం జరిగిందన్నారు .వారాంతపు పరీక్షలు విద్యార్థులు అధిక ఉత్తీర్ణత శాతం సాధించడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు .అనంతరం మండల ద్వితీయ స్థానం సాధించిన పోతిరెడ్డి వెంకట సత్య శిరీషను ఉపాధ్యాయులు, డైరెక్టర్ నడుంపల్లి రామకృష్ణంరాజు ఘనంగా సత్కరించారు .మిగతా విద్యార్థులను అభినందించారు .తమ స్కూలు ప్రతిష్టను,నిలబెట్టటమే కాకుండా జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు .స్కూల్లో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకొని జీవితంలో స్థిరపడ్డారని గుర్తు చేశారు.ప్రయోజకులైన విద్యార్థులను చూస్తుంటే తన మనసు ఆనందం తో ఉ పొంగి పోతుందని తెలిపారు .ఒక మనిషిగా, ఒకస్కూలు డైరెక్టర్ గా ఇంకేం కావాలని ఆనందం వ్యక్తం చేశారు .తమ స్కూల్ విద్యార్థులు ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో,చేసేవృత్తులో రాణిస్తూ ,అందరి మన్నలను పొందుతూపిల్లాపాపలతో కుటుంబ సమేతంగా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థులను అభినందించిన వారిలో ఉపాధ్యాయులతో పాటు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్య విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళి



నిడదవోలు మే 7 ప్రభాతవార్త : బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించి మన్య విప్లవ పోరాటానికి నాయకత్వం వహించి స్వాతంత్ర పోరాటంలో అగ్ర భాగాన నిలిచిన మన్య విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నిడదవోలు పట్టణ పరిసర గ్రామాలలో పలు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించిన సిపిఎం జిల్లా నాయకులు జువ్వాల రాంబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తికి సాహసానికి ధైర్యానికి ప్రతీక అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. సాయిధ పోరాటం ద్వారా బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాలు నిలిచారని ఆయన పోరాట పటిమ త్యాగనిరతి నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన వారసులుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో**

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మన్య విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జిల్లా నాయకులు ఈ. గ్రీష్మ కుమార్ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ తెల్లదొరలా దోపిడీ పాలనకు సమర గీతం పాడాలని దేశ ప్రజల విముక్తి కోసం మహత్తర ప్రజా ఉద్యమం నిర్వహించి ప్రాణాలర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన త్యాగానికి 99 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో దోపిడి అంతం కాలేదని తెల్లదొరల స్థానంలో నల్ల దొరలు శ్రమజీవులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా యువత కార్మిక వర్గం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీపర్తి వీర్రాజు పామర్తి సత్యనారాయణ రవ్వ సురేష్ కుమార్ బి నాగేంద్ర కార్తీక్ చైతన్య ప్రకాశం మురళి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో**

బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మన్య విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అధ్యక్షుడు నీలం రామారావు బి సూర్యనారాయణ గున్నబత్తుల బాబి గోపి భాస్కర్ గున్నబత్తుల సత్యనారాయణ మూర్తి బండి సూర్యనారాయణ విజయ్ కుమార్ రాజు తదితరులు పాల్గన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### సిపిఐ, బికెఎంయు డిమాండ



ప్రభాతవార్త-ఏలూరు : అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎం యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆదివారం డిమాండ్ చేశారు. గత పది రోజుల నుండి జిల్లాలో అకాల వర్షాలు పడుతున్నాయని దీనివలన జిల్లాలో వరి, మొక్కజొన్న, మిర్చి, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం అని ప్రభుత్వం చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టి ఉంటే రైతులు నష్టపోయేవారు కాదని, ఇది ప్రకృతి వైపరీత్యం కాదని ప్రభుత్వ వైఫల్యమైనని విమర్శించారు. పండించిన పంటలు నష్టపోయి పొలాల్లో రైతులు నానా అవస్థలు పడుతుంటే నేటి వరకు ఒక్క వ్యవసాయ అధికారి కూడా వారి వైపు కన్నెత్తి చూడకపోవటం దారుణం అన్నారు. రైతులను ఆదుకోవడం అంటే వ్యవసాయం గురించి అవగాహన తెలియని అధికారులను నియమించడం కాదని, రైతులకు అవసరమైన విపత్తు నివారణ చర్యలు చేపట్టడం అని సూచించారు. ఎకరాకు రూ.25 వేలకు పైగా ఖర్చు చేసిన రైతులకు కౌలు అధిక భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పండించే పంట భూమి విస్తీర్ణం, రైతుల సంఖ్య పెరిగిందని చెప్పలేని ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జిల్లాలో గోనె సంచులు సరఫరా లేని కారణంగా దీన్ని అవకాశంగా తీసుకున్న మిల్లు యజమానులు ధాన్యం కొనుగోలులో రైతుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు రైతుల వద్ద నుండి బస్తాకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తడిచిన, మొలకెత్తిన, నూకగా మారిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా కనీసం మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి వరి, మొక్కజొన్న, మామిడి, మిర్చి రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరిగే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : ఏపీఆర్ఎస్ డిమాండ్



ప్రభాతవార్త-ఏలూరు : అకాల వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురు గాలుల వలన రాష్ట్రంలో పంటలు నష్టపోయిన రైతాగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో అకాల వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురు గాలుల వలన వరి, మొక్కజొన్న, పసుపు, అరటి, మిర్చి, కూరగాయలు తదితర పంటలు దెబ్బతిని లక్షలాది ఎకరాలలో రైతాంగం నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు జరిగిన నష్టాలను వెంటనే ఎన్యుమరేషన్ చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పంట నష్టాలపై సమీక్ష ఆలస్యంగా చేయడం వలన క్షేత్రస్థాయిలో రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టకపోవడంతో కల్లాల్లో ఉన్న పంట సైతం తడిచి మొలకలు వచ్చి రైతుల నష్టపోవాల్సి వచ్చిందన్నారు.కల్లాల్లో ఉన్న పంటకు నష్టం జరిగితే పంట నష్టాలు నమోదు చేయడం లేదన్నారు. పంటకు ఏ దశలో నష్టం జరిగినా ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న తదితర పంటలకు ఎకరాకు రూ.20వేలు, పసుపు, అరటి, మిర్చి తదితర వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలన్నారు. నష్టపోయిన రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. పంటల బీమా పరిహారం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గంటా పాపారావు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేయాలని కోరారు. వర్షాలకు తడిచిన ధాన్యం, మొక్కజొన్న పంటలను రాష్ట్ర ప్రభుత్వమే నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు వలలు జరిగిన పంట నష్టాలు రైతుల సమస్యలపై జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని చెప్పారు. నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## అల్లూరి మహోజ్వల శక్తి



పెనుమంట్ర, మే-07, ప్రభాతవార్త: సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అల్లూరి సీతారామరాజు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. మన్యం విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఎం , డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నత్తా రామేశ్వరం సెంటర్ లో ఆదివారం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఆయన పూలమాల చేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి సీతారామరాజుని కొనియాడారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు సీతా రామరాజు అని అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, నాయకులు విజయకుమార్ , మేక వెంకటేశ్వరరావు , రామాంజనేయులు , పవన్ , భవ్య, శ్రీ రోహిత్ వెంకటశర్మ,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసి ధాన్యం రైతులను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

లింగపాలెం ప్రభాతవార్తలింమే 7......గపాలెం మండలం కొనిజర్లలో విలేకరులతో సమావేశమయ్యారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంరైతుల దగ్గర తడిసినధాన్యం మొత్తం కొనాలని అకాల వర్షాల వల్ల దాన్యం మొత్తం తడిసిపోయి రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు కూడా లేదని మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ అన్నారు వర్షాలు వల్ల ధాన్యం తడిచిపోవడంతో రైతు పరిస్థితి దారుణంగా ఉందని రైతు బతుకు చిన్నభిన్నమైందని అన్నారు ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు ఒకపక్క ఆర్ బి కెలలో రైతుల దగ్గర ధాన్యం కొంటున్నాము అంటూనే సంచులు ఇవ్వకుండా తిప్పుతున్నారని లోతట్టు ప్రాంతాల రైతులు పొలాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకుంటే వర్షాల వల్ల పొలాలు మునిగి దాన్యం మొలకలు వచ్చాయని వాటిని కూడా కొనాలని అన్నారుధాన్యం ఏదో ఒక రేట్ కిఅమ్ముదాం అన్నాదాన్ని కూడా కొన్ని నాధుడు లేదని అన్నారు మా నాయకుడు నారాచంద్రబాబు నాయుడు ధాన్యం కొనుగోలుకోసండెడ్ లైన్ పెట్టి ఒకరోజు పూర్తయిందని సోమవారం సాయంత్రం లోపు ధాన్యాన్ని కొనాల్సిందేనని కొనకపోతే రైతులతో కలిసిపోరుబాట పడతామని హెచ్చరించారు తెలుగుదేశం పార్టీ ఎప్పుడురైతుల పక్షాన ఉంటుందని ఆయన అన్నారు ధాన్యం కొనకపోతే రైతులతో పాటు ధర్నా చేస్తామని అన్నారు ఒకపక్క రైతులు ధాన్యం మొలకలు తడిసిన ధాన్యం మొలకలు వచ్చి బాధపడుతుంటే మరోపక్క మంత్రులు వారిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని రైతు కన్నీరు రాజ్యానికి మంచిది కాదని అన్నారు ఒకవైపు ఎలా ఉంటే మరోవైపు అధికారులు కలలో తడిసిన పంటకు పరిహారం రాదని నిలువు మీద ఉన్న పైరుకి మాత్రమే పరిహారం ఉంటుందని అనడం దారుణమని అన్నారు జిల్లాలో మొక్కజొన్న వరి ఉద్యానవన పంటలు నేల వాలిన గాని అధికారులు వాటిని పరిశీలన చేయడం లేదనిస్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్యం మొత్తం కొనాలని %జూ% హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలుగు లింగపాలెం మండల తెలుగు రైతు అధ్యక్షులు బొల్లిన పుల్లారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను మారంపూడి ప్రసాద్ పిల్లల శ్రీను ప్రభాకరరావు వెంకటసుబ్బారావు పలువురు రైతులు పాల్గొన్నారు

## ప్రజల మధ్య మత వైషమ్యాలు, విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి ప్రభుత్వం



ప్రభాతవార్త-ఏలూరు : మన్యం వీరుడు సీతారామరాజు వంటి ఎందరో సమరయోధులు ఎందరో దేశంలోని ప్రజలందరినీ కులమతాలకు అతీతంగా కలిపి ఐక్యంగా పోరాటాలు చేయడం ద్వారా స్వతంత్రం సాధిస్తే, నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మత వైషమ్యాలు తీసుకొచ్చి విద్వేషాలు సృష్టిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రవి దుయ్యబట్టారు. మన్యపు విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆఫీసులో ఘన నివాళి అర్పించారు. ఆదివారం స్థానిక పవర్ పేట సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభ సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి రవి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన జిల్లా ముద్దుబిడ్డ, అని స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ధీరుడు అని కొనియాడారు. అట్టడుగు వర్గాల ప్రజలైన గిరిజనుల హక్కుల రక్షణ కోసం పోరాడాడని గుర్తు చేశారు. అడవి బిడ్డలైన ఆ గిరిజనులనే ఆయుధాలుగా మలుచుకొని తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటాన్ని నడిపిన యోధుడని అన్నారు. సీతారామరాజు దేశంలో గిరిజనులు కోసం ఆనాడే పోరాడి వారికి భూములు సాధించి పెడితే, నేటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అటవీ భూములను తిరిగి మరలా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని విమర్శించారు. దీనితో రాజ్యాంగం కల్పించిన అటవీ భూములపై గిరిజనుల హక్కులు కాలరాయపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో గిరిజన చట్టాల అమలకు కృషి చేయాలని అన్నారు. ఒక ప్రక్కన గిరిజనుల భూములు రక్షణకై, రెండో ప్రక్కన ప్రజల సమైక్యతకై కృషి చేయడం ద్వారానే అల్లూరి సీతారామరాజు కి నివాళులు అర్పించినట్టు అవుతుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు, ఏ శ్యామల రాణి, నాయకులు పి.ఆదిశేషు, సిపిఎం ఏలూరు నగర కమిటీ సభ్యులు బి జగన్నాధ రావు, కే.రామాంజనేయులు, కట్టా సత్యనారాయణ, వి.శైలజ, నాయకులు జె గోపి, పి.జానుబాబు, బి.త్రినాథ్, మీసాల సత్యనారాయణ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మేఘనను సన్మానించిన శ్రీ శశి యాజమాన్యం శ్రీనివాసరావు, నాగమణి






ఉండి. మే7. ప్రభాతవార్త : పదో తరగతి ఫలితాల్లో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన కందిగట్ల మేఘనతో పాటుగా ,సత్యనాగ అఖిల్ ను,సుదీప్తి నుశ్రీ శశి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం కండవరపు శ్రీనివాసరావు ,నాగమణి ,ఉపాధ్యాయులు ,దుస్సాలువ మెమొంటోలతో ఆదివారం ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి శ్రీనివాసరావు దంపతులు అధ్యక్షత వహించారు .సమావేశాన్ని ఉద్దేశించి విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు మాట్లాడుతూ తమ పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించడంలో శ్రీ శశి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం కృషి ఎంతో ఉందన్నారు .విద్యార్థులను తమ కన్న బిడ్డల తీర్చిదిద్దిన శ్రీనివాసరావు, నాగమణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు .శ్రీనివాసరావు విద్యార్థులు ప్రతిభ కనపరిచే విధంగా తీర్చిదిద్దటంలో దిట్ట అని కొనియాడారు .విద్యార్థులను ప్రయోజకులను చేయటంలో శ్రీశశికి సాటి ఎవరూ లేరని పేర్కొన్నారు .నమ్మకానికి ,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం శ్రీశ శి స్కూల్ అని తెలిపారు .శ్రీనివాసరావు, నాగమణి మాట్లాడుతూ తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచినందుకు ,స్కూలుకు మంచి పేరు తీసుకొచ్చినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు .భవిష్యత్తులో విద్యార్థులంతా ఉన్నత శిఖరాలు అందిపుచ్చుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.రానున్న రోజుల్లోవిద్యార్థులు మరింత ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని వెల్లడించారు .విద్యార్థులు సాధించిన ఫలితాల్లో ఉపాధ్యాయులు చేసిన కృషి అనలేదని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాముల పర్రు లో అల్లూరి వర్ధంతి నిర్వహించిన ఒకే ఒక్కడు గజ్జల దుర్గాప్రసాద్

ఉండి. మే7. ప్రభాతవార్త : మండల పరిధిలోని పాములపర్రు గ్రామంలో విప్లవ వీరుడు ,మన్యం పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను గజ్జల జ్యోతి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు .అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అల్లూరి చిత్రపటాని పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జ్యోతి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు.సాయుధ పోరాటమే స్వతంత్ర సమపార్జనుకు ఏకైక మార్గమని ఆచరణలో నిరూపించిన మహోన్నత వ్యక్తి అల్లూరి అని కొనియాడారు .అల్లూరి విప్లవ గాదను, శత్రువులు పట్ల ఆయన అనుచరించిన తీరును పలువురికి జ్యోతి దుర్గ ప్రసాద్ వివరించారు .అల్లూరికి నివాళులర్పించిన వారిలో గణేష్ ,శివశంకర్ ,గజ్జల వంశి ,జితేంద్ర ,హరి కైలాస్ ,గజ్జల అరుణ్ కాన్స్టు, భాను శ్రీ ,ప్రదీప్ ,వెంకన్న బాబు ,వెంకన్న ,నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు .

## చింతలపూడి నాగిరెడ్డి గూడెం బాలికల పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు.



లింగపాలెం ప్రభాకర్ ఎస్ సి 2003 వ ఫలితాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల నాగిరెడ్డిగూడెం ఏలూరు జిల్లా నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన సమాచారమును ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాల నుండి 82 మంది విద్యార్థునులు హాజరు అవ్వగా 79 మంది విద్యార్థునులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత సాధించలేని ..2 అత్యధిక మార్కు సాధించిన విద్యార్థినులు ప్రథమ స్థానం తేలే సౌజన్య.. 582 తృతీయ స్థానం పాకనాటి కుసుమ 578 తృతీయ స్థానం గొల్ల శృతిప్రతిభ.. 57 సాధించారు ఈ సందర్భంగా ఇన్చాల్ మరియు సిబ్బంది విద్యార్థి ను లకు అభినందనలు తెలిపారు

## అంకమ్మ తల్లి దేవాలయ పున ప్రతిష్ఠ



లింగపాలెం ప్రభాతవార్త మే 7...లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామంలో ఆదివారంశ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పున ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసి ఆ తల్లి ఆశీస్సులు తీసుకున్న మాజీ విప్,దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ,రంగాపురం సర్పంచ్ రాము నాయకులు వలసపల్లి శ్రీను పల్లి శ్రీను గ్రామంలోని అంకమ్మ తల్లి గ్రామ కమిటీ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పది పరీక్షలలో మండల టాపర్ ఆశ్రితకు అభినందనలు



పెనుమంట్ర, మే-07, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలంలో జరిగిన పదో తరగతి పరీక్షలలో మండల స్థాయిలో వనంపల్లి కి చెందిన విద్యార్థి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఇళ్ళ ఆశ్రిత 578/500 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అనేకమంది మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వనంపల్లిలోని విద్యార్థి స్కూలు యాజమాన్యం పడాల వెంకటరెడ్డి, సుధారాణిలు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి మండల స్థాయి మరియు పంచ గ్రామాలలో ఇళ్ళ ఆశ్రిత(578/600) ప్రథమ స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పూలబొకేతో అభినందించి ప్రోత్సాహక కానుకగా పదివేల రూపాయల చెక్కును జి.లహరి (561/600) ద్వితీయస్థానంలను పూలబొకేతో అభినందించి ప్రోత్సాహకంగా ఐదువేల రూపాయల చెక్కును అందజేయగా, తోటి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఘనంగా దంతులూరి నారాయణరాజు వర్ధంతి




భీమవరం మే 7 ప్రభాతవార్త : భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ నాయకులు, కళాశాల వ్యవస్థాపకులు దంతులూరి నారాయణరాజు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో దంతులూరి వీరోచిత పాత్ర వహించారని, 1945లో ఇంగ్లీష్ వారి పరిపాలనలోనే కళాశాల స్థాపించిన మహోన్నత వ్యక్తి దంతులూరి చిరస్మరణీయుడని అన్నారు. వసుధ ఫౌండేషన్ కార్యదర్శి యిందుకూరి ప్రసాద్ రాజు, రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఉండపల్లి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాల విధానాలకు స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు




భీమవరం మే 7 ప్రభాతవార్త : ఉద్యమాల విధానాలకు స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని, నా దేశం, నా ప్రజలు పరాయి పాలనలో ఉండటం సిగ్గు చేటని విల్లంబులతో మన్యం ప్రాంతంలో ఉద్యమం సాగించి బ్రిటిష్ వారి గుండెల్లో నిదురపోయిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు అన్నారు. నరసయ్య అగ్రహారంలోని అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్వర్యంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మన్యం ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన అల్లూరి చిరస్మరణీయుడని అన్నారు. కార్యక్రమంలో యిందుకురి సుబ్రహ్మణ్యం, కడలి వెంకటేశ్వరరావు, పత్సమట్ల సూర్యనారాయణ రాజు, తిప్పా ముత్యం, కే రాం ప్రసాద్, ముదునూరి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

## బాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



భీమవరం టౌన్ మే 7 ప్రభాతవార్త :భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో అమ్మవారికి 20 కేజీల అవు పాలతో అభిషేకాలు గణపతి హెూమం నిర్వహించారు. కూనపరెడ్డి హృషికేష్, పూర్ణకళ దంపతులచే అమ్మవారికి గులాబీ పూలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. 8,9 తేదీల్లో అమ్మవారికి అభిషేకాలు, లక్ష్మీగణపతి హెూమం, విజయ గణపతికి గరిక పూజ, చండిహెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# సోమేశ్వరుడి సన్నిధిలో అఖండ అన్న సమారాధన





ముదినేపల్లి మే 7( ప్రభాతవార్త). మండలంలోని అల్లూరు గ్రామంలో వెంసిసి ఉన్న పార్వతి సమేత సోమేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివార్ల కళ్యాణం తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తి పరవశంతో నిండిపోయింది. ఆలయ చైర్మన్ గులిపల్లి సుధారాణి దంపతులు పార్వతి అమ్మవారికి బంగారు సూత్రాలు, పాపిడి బిళ్ళ సమర్పించారు. చివరి రోజు అయిన శనివారం సుమారు 3000 వేల మంది భక్తులకు అఖండ అన్న సమాధాన నిర్వహించారు. సమారాధనలు చిన్నలు పెద్దలు అని తారతమ్యం లేకుండా గ్రామస్తులు మమేకమై పరమేశ్వరుడి సన్నిధిలో నిర్వహించారు. సందర్భంగా ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళ్యాణ మహెూత్సవాలు మూడు రోజులు ఎంతో దిగ్విజయంగా గ్రామస్తుల సహకారంతో కొనసాగాయి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించామని గ్రామస్తులకు సోమేశ్వర స్వామి ఆశీస్సులు తప్పక ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలం రామకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడం జరుగుతుంది



పాలకొల్లు ప్రభాతవార్త : ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే సంబంధిత అధికారులతో సమీక్షించి,వారిని క్షేత్రస్థాయిలో స్వీయ పరిశీలన జరిపి సమగ్రంగా పంట నష్టం నివేదిక రూపొందించాలని ఆదేశించడం జరిగినదని ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం తిల్లపూడి,దగ్గులురు,యస్.చిక్కాల,లంకలకోడెరు పలు గ్రామలలో పర్యటించి, సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని ఆదేశించి,రైతులతో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు లంకలకొడేరు మలుపులో వున్న రైస్ మిల్లు ను పర్యటించి రైతులు పండించిన ధాన్యం కనుగొలు చేయాలని రైతులను ఇబ్బంది లేకుండా చూడాలని పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు కన్వీనర్ పార్శి వెంకటరత్నం , దగ్గులూరు సర్పంచ్ విశ్వనాధం కనకభద్రం పేరయ్య ,సప్పారపు కోటేశ్వరరావు ఆకుల నాగ మురళి మండల,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ తీరుపై చార్జిషీట్

తణుకు ప్రభాతవార్త : రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల ప్రకారం, వైసిపి ప్రభుత్వం, దౌర్జన్య, అవినీతి పాలన, అక్రమ పరిపాలన, ప్రజా వ్యతిరేక పరిపాలన నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పై "చార్జ్ షీట్" కార్యక్రమం చేపట్టింది ఈ కార్యక్రమం గ్రామాల్లో పోలింగ్ బూత్ లు నుండి ఉన్న సమస్యలను ఏమైతే ఉన్నాయో అన్ని కూడా నాయకులు తీసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లటం, అలాగే ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలను ప్రభుత్వం గానీ, ఎమ్మెల్యేలు గానీ అమలు చేయకపోవడం, వచ్చిన సమస్యలు ను ఈ నెల 12వ తేదీన అధికారులు దృష్టికి తీసుకువెళ్తాం, ప్రజలు సమస్యలను నేరుగా పార్టీ నాయకులు దృష్టికి తీసికొస్తే పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందని అని జిల్లా బిజెపి అధ్యక్షులు నారిన్న తాతాజీ గారు అన్నారు ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు,జిల్లా బిజెపి ప్రధాన్ కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి,అత్తిలి,తణుకు రూరల్ మండలం బీజేపీ అధ్యక్షులు బాలం మహేష్, వల్లూరి ఝాన్సీ లక్ష్మీబాయి,కర్రి శ్రీధర్ రెడ్డి,బోళ్లడా నాగరాజు పెనుమత్స సోమ సుందర సత్యనారాయణ రాజు, కట్టుంగ చక్రధరరావు రేపాక రామారావు, శ్రీరామ కిరణ్, జి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రైతన్నల బాగే జగనన్న తపన

చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. అనువైన వాతావరణం బట్టి పంటలు పండించే విధంగా రైతులు ఆలోచన చేయాలని సూచించారు. అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందని రైతులు గమనించాలని, ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాలు నమ్మవదని, రైతాంగం పరంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిట్టవరం, గొంది గ్రామాలకు ఇంతవరకు క్రాప్ ఇన్సూరెన్స్ 78.41 లక్షలు, ఇన్పుట్ సబ్సిడీ 44.55 లక్షలు, రైతుభారోసా పథకం ద్వారా 2.26 కోట్లు, పంట రుణాలు సున్నా వడ్డీ ద్వారా 4.97 లక్షలు మొత్తం 3.53 కోట్ల రూపాయలు రైతులకు లబ్ది చేకూరిందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి.ప్రసాదరాజు అన్నారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ కమిషనర్, పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కే.కన్నబాబు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ను చిట్టవరం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు నియోజవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ కడలి రాంబాబు, జడ్పిటిసిలు బొక్కా రాధాకృష్ణ, తిరుమణి బాపూజీ, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, సర్పంచ్ తాడి లక్ష్మణరావు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈదా అనిల్ కుమారి, దొంగ మురళి కృష్ణ తదితర వ్యవసాయ శాఖ అధి కారులు, రైతులు, సిబ్బంది

# ధాన్యం కొనుగోలు సాఫిగా సాగాలి

## - కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాలు



పోడూరు, మే 07, ప్రభాత వార్త : జిల్లా లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ,ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేందుకు మండల ప్రత్యేక అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. ఆదివారం మండలంలోని కవిటం గ్రామం రైతు బరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మిక తనిఖీలు ,పోడూరు తహశీల్దారు కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. జిల్లా ఆకాల వర్షాలు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు జిల్లా కలెక్టరు నిర్దేశం చేశారు. రైతు బరోసా కేంద్రంలో ఈరోజు వరకూ ఎంత మంది రైతులు వచ్చారు. ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, తేమ శాతం చూసే యంత్రాన్ని, స్టాకు ను తదితర వాటిని జిల్లా కలెక్టరు నిశితంగా పరిశీలించి, రైతులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రైతులు ఏవరూ అధైర్య పడవద్దని, మీరు పండించిన పంట అంతా రైతు భరోసా కేంద్రం ద్వారా కొనుగోలు చేస్తామని , నిర్ణీత సమయంలో ధాన్యం సొమ్మును నేరుగా బ్యాంకు లో జమ చేస్తామని జిల్లా కలెక్టరు భరోసా నిచ్చారు.రైసు మిల్లుల వద్దకు ధాన్యం రైతులు తెస్తున్నారా ? వేరే వారు ఎవరైనా తెస్తున్నారా ? అధికారులు పర్యవే క్షించాలని కలెక్టరు ఆదేశించారు. మండలంలో ప్రత్యేక అధికారితో పాటు టీమ్ లుగా తహశీల్దారు , యం పి డి వో , వ్యవసాయ శాఖ అధికారి ధాన్యం కొను గోలును పర్యవేక్షించి , నివేదికలు పంపాలని కలెక్టరు ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఆ చర్యలకు అనుగుణంగా అధికారులు ,సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని కలెక్టరు సూచించారు.ఆన్లైన్ ,ఆఫ్ లైన్ విధానంలో కూడా ధాన్యం కొనుగోలు చెయ్యాలని ,ఆఫ్ లైన్ లో కొన్న ధాన్యాన్ని సాయంత్రం కల్లా ఆన్లైన్ చేయాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏక్కడా రోడ్లపక్కల ధాన్యం ఉండకుండగా ఎప్పటి కప్పుడు ధాన్యం కొనుగోలు చేసి తరలించాలని ఆమె అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లర్లను ఎవర్నీ ఉపేక్షించేది లేదని, రైతులకు ఇబ్బంది కలిగించిన 9 రైస్ మిల్లులను సీజ్ చేయడం జరిగిందని కలెక్టరు అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేందుకు అధికారులు నిరంతరం పనిచేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వేంకటేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమ శాఖ అధికారి వి. అధి శేషు, తహశీల్దారు ఆర్ వి కృష్ణా రావు, వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ, రైతులు, రెవిన్యూ, ఆర్ బి కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకిస్తున్న గౌరవం ఇదేనా...?



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఇటీవల అకాల వర్షాలు కారణంగా ధాన్యం తడిసి మొలకలు వచ్చి నష్టపోయిన రైతులు రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు పర్యటనలో తమ బాధలు వెలిబుచ్చడానికి వస్తే నోటికి వచ్చినట్లు బూతులు మాట్లాడతారా ? అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్ ఆదివారం తీవ్రంగా విమర్శించారు. ఇదేనా మీకు రైతులపై ఉన్న చిత్తశుద్ధి, ఇదేనా అన్నం పెట్టే రైతులకు మీ ప్రభుత్వం ఇస్తున్న గౌరవమని ధ్వజమెత్తారు. నష్టపోయిన రైతులను ఆదుకోవడం చేతకాక ఇలా అవమానపరుస్తారా అని ప్రశ్నించారు. రైతుని అవమానిస్తే కన్న తల్లిని అవమానించినట్లేనని ఆయన పేర్కొన్నారు. రైతులను అవమానించిన వైసీపీ ప్రభుత్వాన్ని రైతులందరూ భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. మంత్రి కారుమూరి ఇప్పటికైనా రైతులకు క్షమాపణ చెప్పి రైతులను ఆదుకోవాలని పెనుమర్తి రామ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# లక్ష్మనేశ్వరంలో లీగల్ క్లినిక్




నరసాపురం రూరల్ ప్రభాతవార్త : నరసాపురం మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మరియు 10వ అదనపు జిల్లా జడ్జి విజయ దుర్గ ఆదేశాల మేరకు లక్ష్మనేశ్వరం ప%శీ%చాయితీ ఆఫీసున %శీ%దు ఏర్పాటు చేసిన లీగల్ క్లినిక్ నందు ఉచిత న్యాయసలహాలు ప్యానల్ న్యాయవాది బళ్ల శ్రీహరి నియమించ బడ్డారు . ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటానని వాటిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీహరి అన్నారు . ఈ కార్యక్రమంలో నరసాపురం బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్ , రిటైన ల్ న్యాయవాది దొంగ నరసింహారాజు పారా లీగల్ వాలంటీర్ కె మురళి మరియు విఆర్ఓ చిరంజీవి పాల్గొన్నారు.

## మన్యం వీరుడికి తెలుగుదేశంనాయకులు ఘన నివాళి



ముదినేపల్లి మే 7 (ప్రభాతవార్త). కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం రాజానగరం లో ఉన్న అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు రావు నాగరాజు పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది . సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర ప్రతి పేదవాడికి స్ఫూర్తిదాయకం కావాలని బ్రిటిష్ పాలకులపై ఆయన చేసిన తిరుగుబాటు ఇప్పటికి చరిత్రలో మరువలేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దావు నాగరాజు మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్ సాగిరాజు సూర్యనారాయణ రాజు దాసరి శ్రీను బోయిన ఫణి కుమార్ శీలం సురేష్ పంతగాని నాగ శ్రీనివాస్ పత్తి శివ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రంథాలయాల్లో విజ్ఞాన కేంద్రాలు





ప్రభాతవార్త నరసాపురం : గ్రంథాలయాల నిర్వహణ ద్వారా సేవలు, విజ్ఞానాన్ని అందించడం అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం బస్టాండ్ ప్రక్కన్న ఉన్న మీరా స్మారక గ్రంథాలయంలో నిర్మించిన సేవా విజ్ఞాన కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి, యువకులు, విద్యావంతులలో ఈ గ్రంథాలయం ద్వారా అందించే సేవా ఉపయుక్తంగా ఉంటాయిని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ గ్రంథాలయం, సేవా విజ్ఞాన కేంద్రాల అభివృద్ధిని ప్రభుత్వ పరంగా అవసరమైన సహకార సహాయాలు అందిస్తానని ప్రసాదరాజు హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు, విజ్ఞాన కేంద్రాల నిర్వహణ వల్ల విద్యా, సాంస్కృతిక సముపార్జనకు ఉపయోగపడతాయన్నారు. విజయవాడ లోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మురళీ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజ్ఞాన కేంద్రాలు ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందిస్తూ తోడ్పాటును అందిస్తునాయుని అన్నారు. రాష్ట్రమాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహ్మద్ మీరా పేరు మీదుగా గ్రంథాలయం ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం ఆనందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ, మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు, ఉద్దరాజు రామం ట్రస్ట్ చైర్మన్ మంతెన సీతారాం, అల్లూరి సీతారామ రాజు భగత్ సింగ్ సేవా కేంద్రం చైర్మన్ బి బలరాం, నరసాపురం బార్ అసోసియేషన్ మాజీ అద్యక్షులు నల్లిమిల్లి జోసఫ్,జకెట్, అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం నిర్వాహకులు బాపూశ్రీ తదితరులు మాట్లాడారు. సభకు మీరా గ్రంథాలయ, సేవా విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు కవురు పెద్దిరాజు అధ్యక్షత వహించగా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు వందన సమర్పణ చేశారు.

# లక్కవరంలో ఉచిత యోగా శిక్షణ శిబిరం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ హైస్కూలులో ఈ నెల 1 నుంచి జూన్ 6వ తేది వరకు పిల్లల్లో శారీరక మానసిక ఉల్లాసం, బుద్ధి వికాసం కోసం బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ తరపున ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని యోగా టీచర్ జి.లక్ష్మి ఆదివారం తెలిపారు. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు నెల రోజుల పాటు యోగా శిక్షణ శిబిరం జరుగుతుందన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరుగుతుందని, వివరాలకు 9553556606, 9553556606ను సంప్రదించాలని ఆమె కోరారు.

# మహిళా క్రీడాకారులకు న్యాయం చేయాలి




ముసునూరు మే 7 ప్రభాతవార్త: మహిళా క్రీడాకారినీలకు భద్రత కల్పించాలని, వారి గౌరవానికి భంగం లేకుండా ప్రోత్సహించాలని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ నాయకులు వేముల బక్కయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రమణక్కపేట గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ కమిటీ సమావేశం కార్యదర్శి వేముల మహాలక్ష్మి అధ్యక్షతన మహిళా మల్లయుద్ధం క్రీడాకారులకు సంఘీభావంగా నిరసన ఆందోళన కార్యక్రమం జరిగింది. బక్కయ్య మాట్లాడుతూ మహిళా మల్ల యుద్ధం క్రీడాకారులకు న్యాయం చేయాలని,ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన దీక్ష చేస్తున్న క్రీడాకారులకు సంఘీభావంగా మే 10, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో పాల్గొని మహిళా క్రీడాకారులకు మన సంఘీభావాన్ని తెలియచేద్దాం అన్నారు.గత కొద్ది రోజులుగా మన దేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మహిళా క్రీడాకారులు న్యాయం కోసం ఉద్యమం చేస్తున్నారు. లైంగిక వేధింపుల నుండి తమకు రక్షణ కల్పించాలని, నేరానికి పాల్పడిన బ్రిజ్ భూషణ్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తుండగా మోడీ సర్కార్, హెూం మంత్రి అమిత్ షా వారికి న్యాయం చేయకపోగా, ఢిల్లీ నగర పోలీసులలో కొందరు అధికారులు రాత్రిపూట వారిపై దాడి చేయడం ఘోరాతి ఘోరం.వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ పై చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నా%శీ% అన్నారు. బిజెపి పార్లమెంటు సభ్యుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మహిళా క్రీడాకారునులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని అతనిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అతనిని జాతీయ రెజ్లింగ్ సమాఖ్య నుండి తొలగించాలని అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తున్నది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వారం రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తుండగా స్పందించని కేంద్ర వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. " బేటి బచావో బేటి పడావో "నినాదాలు మాటున బిజెపి పార్లమెంటు సభ్యుడు క్రీడాకారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించటం స్త్రీలకు వారిచ్చే గౌరవం ఏమిటో స్పష్టమై%శీ%ది. సభ్య సమాజం సిగ్గుపడే విధంగా బ్రిజ్ భూషణ్ వ్యవహార శైలి ఉంది. ఒక మైనర్ క్రీడాకారిణి కూడా దాడికి గురైంది. దోషిని పోక్సో చట్టం కింద అరెస్టు చేయవలసి ఉండగా నేటి వరకు మోడీ నోరు మెదపడం లేదన్నారు. క్రీడాకారులు ఎంతో కష్టపడి దేశానికి ప్రతిష్ఠ తెచ్చే విధంగా అవార్డులు, మెడల్స్ తెచ్చినప్పుడు భుజాలు ఎగరేసే పాలకులు నేడు తమ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యునిపై చర్యలు చేపట్టకపోవడం, సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే వరకూ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడం వీరి బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తోంది. ప్రజాస్వామ్య యుతంగా వారు చేస్తున్న ఆందోళనపై ఢిల్లీ పోలీసులు పరమ పాసవికంగా తాగి దాడి చేయటం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేముల మహాలక్ష్మి, అధ్యక్షులు ఆముదాల పార్వతి, కమిటీ సభ్యులు ,సుమాంజలి,సునీత, రాణి ఎడ్లపల్లి మాణిక్యం, జుజ్జువరపు మాణిక్యం, దారా బేబీ శాలని, వజ్రం, గంటాటి లహరి,గడ్డం అమృత, జుజ్జువరపు రత్తమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో విగ్రహాలు ప్రతిష్ఠాపన



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని లక్వకరంలో అరుంధతీపేటలో ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం, సమరసతా సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవాణీ ట్రస్ట్ ద్వారా రూ.10లక్షలతో నిర్మించిన కళ్యాణ రామాలయంలో రామాలయ విగ్రహాలు, గుడి ప్రతిష్ఠా కార్యక్రమం రుత్వికుల ఆధ్వర్యంలో హెూమాలతో వేలాది మంది హిందువుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.విష్ణు, గ్రామ పెద్దలు వందనపు రామబ్రహ్మం, ఎస్ఎస్ఎఫ్ ధర్మ ప్రచార ప్రముఖ్ మంగళగిరి శ్రీనివాస్, జంగారెడ్డిగూడెం ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకటరమణ, కొత్తూరి బంగారమ్మ, వీహెచ్‌పీ నాయకులు కేవీఆర్.సత్యనారాయణ, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, పి.విశ్వనాథ్ తదితరులతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 14న జంగారనెడ్డిగూడెంలో జరిగే హనమాన్ శోభాయాత్రకు యావత్ హిందూ సమాజం అంత రావాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నసమారాధన జరిగిందని ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధనరావు తెలిపారు.

## యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో నవ్వుల దినోత్సవం

# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొంటున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్ధిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపెనర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు. కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆతనికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికొలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఓదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్ధిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్, అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్డ్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సార్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నింగ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్ జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.



## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలిబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాను. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాఉడు. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్ది మంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అనుభవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీవల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజిటల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.



క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగదారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్లు తిరిగి చెల్లింపు విధానంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థలను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యులర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రిబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమావధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడంతో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందుతున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులేటరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తున్నారు.

## లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూపించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారులు డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల కిందట బిఎస్ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండగా, ప్రస్తుతమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.





## 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగిసిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహభాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశాలు విదేశీ మారక నిల్వలు పెరిగేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.



## అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.




## వాణిజ్యం

## ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణమైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితాలో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసుకొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయాలంటే యుపిఐ పిన్ తప్పనిసరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్టంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావాదేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. సత్వరమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.




## చాట్‌జిపిటికి ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృషిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోనున్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడించారు. మానవ మెదడు చాలా శక్తి వంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారా లను చూపారన్నారు.




## బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతు గత బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.